గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	సయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 178 * హైదరాబాదు 6—7—1963 శనివారము * 4 పేజీలు 7 సయాపైసలు

SCHOOL TEXT BOOKS

1 Vidyarthi English Readers Book I (Approved as a Text Book for Class III by Government Schools).
2. General Science XI and XII Classes in Telugu. [for Multi-purpose & Higher Secondary Schools]
3. General Education, B. A., B. Sc., & B. Com.

Publishers:
Vidyarthi Publications
Sultan Bazar, Hyderabad-1.

మాస్కోలో రష్యా-చైనా చర్చలు మొదలు

విమానాశ్రయంలో చైనా ప్రతినిధివర్గానికి గట్టి రక్షణ ఏర్పాట్లతో లాంఛనప్రాయ స్వాగతం

మాస్కో, జులై 5

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్ సియావ్ పియాంగ్ నాయకత్వాన రష్యాతో సిద్ధాంతవిభేదాలపై చర్చల నిమిత్తం చైనా ప్రతినిధివర్గం ఈవేళ మాస్కో చేరింది. చేరిన తర్వాత రెండు గంటలలోనే ఈరాత్రి 7 గంటలకే చర్చలు ప్రారంభమయ్యాయి.

మాస్కోలోని విమానాశ్రయములో చైనా ప్రతినిధివర్గానికి రష్యా సిద్ధాంత నిపుణులగు మైఖేల్ సుస్లోవ్ చైనాలోని రాయబారి పీటర్ పెర్వెంకో మున్నగువారు స్వాగతమిచ్చారు. గట్టి రక్షణ ఏర్పాట్లు చేయబడ్డాయి. విమానాశ్రయం దాటనీకు ఎవరినీ రానీయలేదు. చైనా రాయబార కార్యాలయోద్యోగులు, చైనా విద్యార్థులు 250 మంది విమానాశ్రయానికి వచ్చారు.

ఆదివారంనాడు మాస్కోలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ప్రారంభం కానున్నది. ఈ ఉత్సవానికై చైనా ఇంతకు పూర్వం ఒక కథా చిత్రాన్ని, ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని పంపింది. ఇప్పుడా చిత్రాలను చైనా వాపసుతీసుకోదలిచింది. అంటే చైనా ఈమాస్కో చలన చిత్రోత్సవం నుండి ఉపసంహరించుకున్నదన్న మాట. చైనా తీసుకున్న ఈ నిర్ణయానికి ఏమీ హేతువు ప్రకటించబడలేదు.

పెకింగ్‌లో పీడ్కోలు

పెకింగ్, జులై 5

సోవియట్ కమ్యూనిస్టులతో సైద్ధాంతికచర్చలు ప్రారంభించడానికి మాస్కో వెళ్ళుతున్న సప్త సభ్య ప్రతినిధివర్గానికి చైనా అధ్యక్షులు లియూ షావోచీ, ప్రధాని చౌ ఎన్ లై, ఇంకా ఇతర ప్రముఖ నాయకులు నేడు విమానాశ్రయంలో పీడ్కోలు ఇచ్చారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో త్సే టుంగ్ విమానాశ్రయానికి రాలేదు.

రష్యనులు సరికొత్తగా దూషణలు, దాడులు, అభాండాలు వేసినప్పటికీ, తాము చర్చలు కొనసాగిస్తామని పార్టీ కేంద్ర సంఘం నేడిక్కడ జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ఆఖరు క్షణంలో చైనీయులు తమ చర్చలను నిలిపివేయవచ్చని వెలువడిన వదంతులను ఈ ప్రకటన ఖండిస్తున్నది.

తాము జరిపే చర్చల సందర్భంలో సోవియట్ ఆరోపణలకు సమాధానం ఇవ్వవలసిందిగా చైనా ప్రతినిధివర్గం ఆదేశించబడిందని ఈ ప్రకటన వెలువడుతున్నది. నవచైనా వార్తాసంస్థ ఈ ప్రకటనను ప్రచురించింది.

చర్చలు ఒక ఒప్పందానికి చేరుకునేందుకుగాను అత్యంత ఓర్పును ప్రదర్శించాలనీ, అవిరళ కృషి సల్పాలనీ ప్రతినిధివర్గాన్ని కేంద్ర సంఘ ఆదేశించింది.

చైనా, రష్యా కమ్యూనిస్టుపార్టీల మధ్య అనుదినం పెరిగివస్తున్న సైద్ధాంతిక విభేదాలకు, పరస్పర నిందారోపణలకు స్వస్తిచెప్పాలన్న ఆకాంక్ష ఈ ప్రకటనలో విదితమవుతున్నది.

రష్యాకు చైనా ఆహ్వానం

పెకింగ్, జులై 5

ముగ్గురు చైనా సభ్యులతో సైద్ధాంతికచర్చలు ప్రారంభించడానికి మాస్కో వెళ్ళుతున్న సప్త సభ్య ప్రతినిధివర్గానికి చైనా అధ్యక్షులు లియూ షావోచీ, ప్రధాని చౌ ఎన్ లై, ఇంకా ఇతర ప్రముఖ నాయకులు నేడు విమానాశ్రయంలో పీడ్కోలు ఇచ్చారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో త్సే టుంగ్ విమానాశ్రయానికి రాలేదు.

రష్యనులు సరికొత్తగా దూషణలు, దాడులు, అభాండాలు వేసినప్పటికీ, తాము చర్చలు కొనసాగిస్తామని పార్టీ కేంద్ర సంఘం నేడిక్కడ జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ఆఖరు క్షణంలో చైనీయులు తమ చర్చలను నిలిపివేయవచ్చని వెలువడిన వదంతులను ఈ ప్రకటన ఖండిస్తున్నది.

తాము జరిపే చర్చల సందర్భంలో సోవియట్ ఆరోపణలకు సమాధానం ఇవ్వవలసిందిగా చైనా ప్రతినిధివర్గం ఆదేశించబడిందని ఈ ప్రకటన వెలువడుతున్నది. నవచైనా వార్తాసంస్థ ఈ ప్రకటనను ప్రచురించింది.

చర్చలు ఒక ఒప్పందానికి చేరుకునేందుకుగాను అత్యంత ఓర్పును ప్రదర్శించాలనీ, అవిరళ కృషి సల్పాలనీ ప్రతినిధివర్గాన్ని కేంద్ర సంఘ ఆదేశించింది.

చైనా, రష్యా కమ్యూనిస్టుపార్టీల మధ్య అనుదినం పెరిగివస్తున్న సైద్ధాంతిక విభేదాలకు, పరస్పర నిందారోపణలకు స్వస్తిచెప్పాలన్న ఆకాంక్ష ఈ ప్రకటనలో విదితమవుతున్నది.

రష్యాకు చైనా ఆహ్వానం

పెకింగ్, జులై 5

ముగ్గురు చైనా సభ్యులతో సైద్ధాంతికచర్చలు ప్రారంభించడానికి మాస్కో వెళ్ళుతున్న సప్త సభ్య ప్రతినిధివర్గానికి చైనా అధ్యక్షులు లియూ షావోచీ, ప్రధాని చౌ ఎన్ లై, ఇంకా ఇతర ప్రముఖ నాయకులు నేడు విమానాశ్రయంలో పీడ్కోలు ఇచ్చారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో త్సే టుంగ్ విమానాశ్రయానికి రాలేదు.

రష్యనులు సరికొత్తగా దూషణలు, దాడులు, అభాండాలు వేసినప్పటికీ, తాము చర్చలు కొనసాగిస్తామని పార్టీ కేంద్ర సంఘం నేడిక్కడ జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ఆఖరు క్షణంలో చైనీయులు తమ చర్చలను నిలిపివేయవచ్చని వెలువడిన వదంతులను ఈ ప్రకటన ఖండిస్తున్నది.

తాము జరిపే చర్చల సందర్భంలో సోవియట్ ఆరోపణలకు సమాధానం ఇవ్వవలసిందిగా చైనా ప్రతినిధివర్గం ఆదేశించబడిందని ఈ ప్రకటన వెలువడుతున్నది. నవచైనా వార్తాసంస్థ ఈ ప్రకటనను ప్రచురించింది.

చర్చలు ఒక ఒప్పందానికి చేరుకునేందుకుగాను అత్యంత ఓర్పును ప్రదర్శించాలనీ, అవిరళ కృషి సల్పాలనీ ప్రతినిధివర్గాన్ని కేంద్ర సంఘ ఆదేశించింది.

చైనా, రష్యా కమ్యూనిస్టుపార్టీల మధ్య అనుదినం పెరిగివస్తున్న సైద్ధాంతిక విభేదాలకు, పరస్పర నిందారోపణలకు స్వస్తిచెప్పాలన్న ఆకాంక్ష ఈ ప్రకటనలో విదితమవుతున్నది.

7,8 తేదీల్లో ప్రధాని పంజాబ్ పర్యటన

8వ తేదీన లుధియానాలో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 5

ఈ నెల 7,8 తేదీలలో ప్రధాని నెహ్రూ పంజాబ్‌లో ఉంటారు. 7 తేదీ చండీగఢ్‌కు వెళ్ళుతారు.

మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. మధ్యాహ్నం పంచాయత్ భవన్‌కు ప్రారంభోత్సవం చేసి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. చండీగఢ్‌లో ఆరాత్రి ఉండి 8వ తేదీన మర్జివాల్ గ్రామానికి వెళ్ళుతారు. అక్కడి గ్రామసంతలో పాల్గొంటారు. అక్కడినుండి లూధియానాకు వెళ్ళి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికా సహాయంతో నిర్మించబడుతున్న ఈ విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవానికి యు.ఎస్. రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రైత్ హాజరవుతారు. 8వ తేదీ రాత్రి ఢిల్లీకి ప్రధాని తిరిగి వస్తారు.

మంగోలియాతో ఇరాక్ దౌత్యసంబంధాల తెగదెంపులు

బగ్దాద్, జులై 5

మంగోలియాతో ఇరాక్ దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకున్నదని ఇరాక్ విదేశాంగ మంత్రి తలిబ్ హుసేన్ ఎఫెండి నిన్న ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి ఎజెండాలో ఖుర్దిస్ తిరుగుబాటుదారుల సమస్యను ప్రతిపాదించడానికి ఆ దేశం పూనుకున్నందువల్ల తాము ఈ విధంగా చేయవలసివచ్చిందని వీరన్నారు. మంగోలియా ఈ తిరుగుబాటుదారుల వ్యవహారంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నదని ఇరాక్‌పట్ల దుష్ప్రచారాన్ని చేస్తున్నదని ఇరాక్ వ్యవహారాలలో జోక్యం కల్గించుకుంటున్నదని పాలిస్ తెలిపారు.

రాష్ట్ర హౌసింగ్ బోర్డు అధ్యక్ష పదవి

గృహ నిర్మాణాలతో సంయుక్త కార్యదర్శి నియామకం

హైదరాబాద్, జులై 5

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ బోర్డు అధ్యక్ష పదవికి రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య గృహ నిర్మాణ మున్సిపల్ పరిపాలనా శాఖల సంయుక్త కార్యదర్శిని రాష్ట్ర ప్రభుత్వం జులై 1 నుండి నియమించింది. బోర్డు 1960 జులై 1న స్థాపించబడినప్పటినుండి దానికి అధ్యక్షులుగా ఉన్న శ్రీ ఎ. రాఘవరెడ్డి (ఐ.ఎ.ఎస్.) పదవీకాల పరిమితి జూన్ 30న ముగుస్తుంది.

భవనాలు ప్రజారోగ్య వ్యవహారాల శాఖ ఇంజనీర్ మున్సిపల్ పరిపాలనా వ్యవహారాల శాఖ సెక్రటరీ ఇప్పుడు బోర్డు సభ్యులుగా నియమించబడ్డారు.

మంగోలియాతో ఇరాక్ దౌత్యసంబంధాల తెగదెంపులు

బగ్దాద్, జులై 5

మంగోలియాతో ఇరాక్ దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకున్నదని ఇరాక్ విదేశాంగ మంత్రి తలిబ్ హుసేన్ ఎఫెండి నిన్న ప్రకటించారు.

ఐక్యరాజ్యసమితి ఎజెండాలో ఖుర్దిస్ తిరుగుబాటుదారుల సమస్యను ప్రతిపాదించడానికి ఆ దేశం పూనుకున్నందువల్ల తాము ఈ విధంగా చేయవలసివచ్చిందని వీరన్నారు. మంగోలియా ఈ తిరుగుబాటుదారుల వ్యవహారంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నదని ఇరాక్‌పట్ల దుష్ప్రచారాన్ని చేస్తున్నదని ఇరాక్ వ్యవహారాలలో జోక్యం కల్గించుకుంటున్నదని పాలిస్ తెలిపారు.

కొత్తపి.ఆర్.ఓ.ను ఎన్నుకోనవసరం లేదని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయం

ఆంధ్ర ప్రదేశ్ వివాదాల పరిష్కర్తగా శ్రీ లాల్ బహద్దర్ నియామకం

ఇటీవలి పరాజయాల్ని గురించి పరిశీలనకు ఆగష్టు 9,10 తేదీల్లో ప్రత్యేక ఎ.ఐ.సి.సి. సమావేశం

న్యూఢిల్లీ, జులై 5

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంస్థాగత ఎన్నికల రద్దును గురించి కాంగ్రెస్ కార్యవర్గం నేడు జరిపిన అత్యవసర సమావేశంలో పరిశీలించి జులై 12న ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగినప్పుడు కొత్త ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎన్నిక జరుగనవసరంలేదని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వివాదాలను కార్యవర్గం తరపున పరిశీలించి పరిష్కరించడానికి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రిని నిర్ణయించారు కూడా.

నేడు కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశం ప్రధాని శ్రీ నెహ్రూ యింట జరిగింది.

గత ఫెబ్రవరిలో కాంగ్రెసు కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా శ్రీ తులసీదాస్ జాధవ్‌ను నియమించింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంస్థాగత ఎన్నికలకు 14వ తేదీని ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి శ్రీ తులసీదాస్ జాధవ్ నిర్ణయించారు. చేయవలసిన కార్యక్రమం చాలా ఉన్నందున కార్యకర్తల కోరికపై ఆయన యీ సంస్థాగత ఎన్నికలు 15వ తేదీన కూడా జరిగేట్లు కార్యక్రమాన్ని పొడిగించారని పైరాగ్ పత్రికలో తెలిసింది.

నేడు కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశానికి ఢిల్లీలో ఉన్న కార్యవర్గ సభ్యులు, కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి హాజరైనారు.

ఇటీవలి ఉపఎన్నికల్లో కాంగ్రెసు పరాజయాల్ని గురించిపరిశీలి చేయడానికి ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశాన్ని ఆగష్టు 9, 10 తేదీలలో జరుపడానికి నేడు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. ఈ ప్రత్యేక సమావేశాన్ని 80 మంది ఎ.ఐ.సి.సి. సభ్యులు కోరారు. కాంగ్రెసు పరాజయాల్ని విచారించేందుకు ప్రత్యేక సమావేశంలో 11 గురు సభ్యులుగల కమిటీని వేయాలని కూడా వీరు కోరారు.

సంస్థాగత ఎన్నికల రద్దుపై కాంగ్రెస్ సంస్థలో కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని తద్వారా విరుద్ధ వాతావరణాన్ని కల్పించవలదని సలహాఇస్తూ కాంగ్రెసు కార్యదర్శి అన్ని సర్క్యులర్ పంపి వేశారు. అంతగా అత్యవసరమనుకుంటే ప్రదేశ్ రిటర్నింగు ఆఫీసర్ సిఫారుసుపై మాత్రమే పి.సి.సి. అధ్యక్షుడు క్రమశిక్షణ చర్య తీసుకోవాలనీ లేకుంటే ఆ చర్యలు చెల్లనేరవనీ ఆ సర్క్యులర్‌లో పేర్కొనబడింది కూడా.

అల్జీరియా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవం

శ్రీ ఆర్. కె. నెహ్రూ ద్వారా భారత ప్రధాని శుభ సందేశం

అల్జీర్స్, జులై 5

అల్జీరియా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గత అర్ధరాత్రి 101 తుపాకి గుండ్లు ప్రేల్చబడ్డాయి. రాత్రిలో జాతీయ జెండా కాల్చబడింది. నేడు అల్జీర్స్ నగరంలో సాగిన బ్రహ్మాండమైన ప్రజా విన్యాసాన్ని ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా తిలకించాడు. అల్జీరియా మిగ్ విమానాలు ఖూనా నినాదం కావించాయి.

ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి భారత ప్రతినిధిగా విశేష రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ అల్జీర్స్ చేరారు. అల్జీరియా వజలకు శుభాకాంక్షలు తెలుపుతూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ పంపిన అభినందన సందేశాన్ని ఆయన స్వయంగా అల్జీరియా ప్రధానికి అందజేశారు.

వలస రాజ్య విధానం నిర్మూలనకు ఆఫ్రికా దేశాలు పాటుపడుతున్న ఉద్యమానికి అభినందనలు తెలుపుతూ ప్రధాని శ్రీ నెహ్రూ తన సందేశంలో ఆ ఉద్యమానికి భారతీయుల మద్దతును ప్రకటించారు.

రు. 37 కోట్ల దాచబడిన బంగారం

వెల్లడి చేయబడినదని శ్రీమతి తారకేశ్వరి సిన్హా వెల్లడి

పాట్నా, జులై 5

ప్రభుత్వ బంగారు కంట్రోలు ఉత్తర్వుల ప్రకటించిన తర్వాత ఆర్థిక మంత్రి గారు ఇచ్చిన మినహాయింపుల పురస్కరించుకొని రు. 37 కోట్ల విలువచేసే దాచబడిన బంగారం బయటపెట్టబడిందని కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా ఇక్కడ తెలిపారు.

ప్రభుత్వ బంగారు కంట్రోలు విధానం విజయవంతమవుతున్నదని ఇప్పుడు విదేశీమారక ద్రవ్య ఆదాయం పెరుగడమే కాక ప్రజలు దేశభక్తులనాడా గూ నాతగ్గినవరని వీరన్నారు.

బెంగ్లూర్‌కు ఉప రాష్ట్రపతి ప్రయాణం

బెంగుళూరు, జులై 5

ఇక్కడ మూడు రోజులున్న తరువాత భారత ఉపరాష్ట్రపతులు డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి ఉదయము ప్రత్యేక విమానంలో బెంగుళూరు వెళ్ళారు.

జిల్లా కలెక్టరు ఎ. వెంకటేశన్, ఇతర అధికారులు సూలూరు విమానాశ్రయము వద్ద వీరికి వీడ్కోలు ఇచ్చారు.

పదిలక్షల మంది యువకులకు తర్ఫీదు

శరీర దార్ఢ్యం పెంపుదల పథకం క్రింద తయారు

సిలా, జులై 5

శరీరదార్ఢ్యం పెంపుదల ఉద్యమం క్రింద 1963-64 వ సంవత్సరంలో దేశంలో 10 లక్షల మంది యువకులకు తర్ఫీదు నివ్వాలని యిక్కడ జరిగిన అఖిలభారత గోష్ఠి సిఫారుసుచేసింది. 19.2-63 లో యీ పథకం క్రింద 2 లక్షల మంది లాభం పొందారు. ఈ ఉద్యమంలో అధిక సంఖ్యాకులు పాల్గొనేందుకు వీలుగా సెప్టెంబరు నుండి దేశ వ్యాప్తంగా వేలకొలది కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

సిలా సమీపాన తారాదేవిలోని విద్యా విషయాల సంయుక్త సలహాదారు, శ్రీ ఆర్. కె. కపూర్ అధ్యక్షతన నాల్గురినాలు జరిగిన యీ గోష్ఠి గురువారంనాడు సమాప్తమయింది.

శ్రీ పింగళి వెంకయ్య కాలధర్మం

విజయవాడ, జులై 5

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రముఖ కార్యకర్త, విశ్రాంత పత్రికా విలేకరి అగు శ్రీ పింగళి వెంకయ్య నిన్న ఇక్కడ కాలధర్మం చెందారు. ఆయనవయస్సు 85 సంవత్సరాలు.

ఇటీవలనే ఆయనకు కాంగ్రెసు ముఖ్యులు సన్మానించారు.

శ్రీనగర్-లే రోడ్డు అభివృద్ధికి అమెరికా సహాయం

లే, జులై 5

శ్రీనగర్-లే రోడ్డును ఎక్కువగా వినియోగించుకునేందుకు వీలుగా దాన్ని అభివృద్ధిపరచడానికిగాను అమెరికా సైనిక సహాయ కార్యక్రమంక్రింద పలకల సాధనసంపత్తిని సమకూర్చడానికి తన ప్రభుత్వం అంగీకరించినదని అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

లే ప్రాంతం సందర్శించేందుకు సతీ సమేతంగా గాల్‌బ్రైత్ ఇక్కడికి విచ్చేశారు.

శరీరదార్ఢ్య రోడ్డునిర్మాణ కార్యక్రమానికి అమెరికా చేస్తున్న సహాయాన్ని ప్రస్తావిస్తూ సైనికుడైన లేహ్‌లో నివసించే జోత్రీ-లా కనుమలోని మంచును తొలగించే సాధనాలను అమెరికా ప్రభుత్వము సమకూర్చి చేయుచున్నట్లు గాల్‌బ్రైత్ తెలిపారు.

ఈ రోడ్డు వైశాల్యాన్ని పెంచి, అభివృద్ధి పరచడానికి కూడా అమెరికా బుల్‌డోజర్లు సమకూర్చి చేయనున్నదని ఇవన్నీ సాధ్యపరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సిలిగురిలో కొత్త రేడియో ట్రాన్స్‌మిటరు

న్యూఢిల్లీ, జులై 5

ఈ నెల 7వ తేదీన సిలిగురిలో కొత్త రేడియో ట్రాన్స్‌మిటర్‌ను ఆరంభిస్తారు కలకత్తా రేడియో కేంద్రానికి సహాయకేంద్రంగా ఇదిపనిచేస్తుంది. 192.8 మీటర్లమీద, అంటే 1560 కిలోసైకిల్సుమీద, మీడియం వేవ్ బ్యాండ్‌లో, ఈ ట్రాన్స్‌మిటర్ పని చేస్తుంది.

పాకిస్తాన్‌లో అఫ్గాన్ రాయబారి

మమ్మదుపటిష్ నియామకానికి పాకిస్తాన్ అంగీకారం

కాబుల్, జులై 5

పాకిస్తాన్‌లో అఫ్గాన్ రాయబారిగా మమ్మద్ పటిష్ మియా వద్‌లాల్ నియామకానికి పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించింది. మియా వద్‌వాల్ వాషింగ్‌టన్‌లో అఫ్గాన్ రాయబారి అఫ్గాన్ పాకిస్తాన్ సంబంధాలు చెడిపోయే వరకు అనగా (1961 వరకు) పాకిస్తాన్‌లో అఫ్గాన్ రాయబారిగా వీరున్నారు.

ఇక అఫ్గాన్‌పాకిస్తాన్‌లో పాకిస్తాన్ రాయబారి నియామకం గూర్చిఇంకా ఆలోచనలో ఉన్నది. పెషావర్, క్వెట్టాలలో అఫ్గాన్ కాన్సుల్‌ల నియామకం గూడా నేడు ప్రకటించబడింది. ఈ రెండు స్థలాలలో కాన్సుల్ జనరల్ నియామకం గూడా జరుగుతుంది.

దుర్గాపూర్ కర్మాగారానికి బ్రిటన్ నుండి పరికరాలు

న్యూఢిల్లీ, జులై 5

దుర్గాపూరు ఉక్కు కర్మాగారము విస్తరణకు పౌ. 2,12,000లు చేసే యంత్ర పరికరములను బ్రిస్టల్‌లోని స్టాక్‌ల్ - పోర్టు సంస్థ సమకూర్చనున్నది. భారత రైల్వేల ఉపయోగానికి [illegible] టన్నుల వాగ్దాన విస్ఫోటన పరికరములు మరియు పరికరములనూ ఈ ఆర్డరు ప్రకారం సమకూర్చి చేయనున్నారు.

పరంగల్‌లో రాష్ట్ర ఉద్యోగుల సమాఖ్య ప్రత్యేక సదస్సు

హైదరాబాదు, జులై 5

ఆంధ్రప్రదేశ్ గుమాస్తాల ఉద్యోగుల సమాఖ్య ప్రత్యేక సదస్సు ప్రాంతీయ సదస్సు అధ్యక్షులు శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షతన జులై 21వ తేదీన పరంగల్‌లో జరుగుతుంది.

కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి ఈ సదస్సుకు ప్రారంభోత్సవము చేస్తారు.

గుమాస్తాలు, స్టెనోటైపిస్టులు, టైపిస్టులు కనీస వేతనాలు కల్పించడం గురించి ఈ సదస్సు చర్చించవలదని సంస్థ కోరుతున్నది.

కేంద్ర యంత్ర పరికరాల ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన

బెంగుళూరు, జులై 5

కేంద్ర యంత్ర పరికరాల ఇన్‌స్టిట్యూట్ భవనానికి ఉర్కు భారీ పరిశ్రమలమంత్రి సి. సుబ్రహ్మణ్యం శంకుస్థాపన చేశారు.

ఈ ఇన్‌స్టిట్యూట్ జెకోస్లావ్ ప్రభుత్వ సాంకేతిక ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పరచబడుతున్నది. బెంగుళూరు నగర పరిధిలోని 92 ఎకరాల స్థలంలో ఈ కర్మాగారం నిర్మించబడుతున్నది.

(శ్రీ) సుబ్రహ్మణ్యం ఈ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తూ ప్రసంగిస్తూ సాంకేతిక విద్యలో ముఖ్యమైన ఇంజనీరింగ్‌లో నలభై సంవత్సరాల ప్రస్తావించారు. యంత్ర పరికరాల నిర్మాణములో ప్రపంచ శిఖరాన ఈ కర్మాగారం ఇవ్వనున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం సభలోనున్న వ్యక్తపరచేశారు. దేశపారిశ్రామికీకరణకు యంత్ర పరికరాల పరిశ్రమ అభివృద్ధి చెందవలసిన అవసరంకలదని అభివృద్ధి ప్రభుత్వం మూడవ పంచవర్ష ప్రణాళికలో 80 కోట్ల విలువగల యంత్ర పరికరాల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు.

నగరానికి జులై 12న మురార్జీ దేశాయి రాక

హైదరాబాదు, జులై 5

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి జులై 12వ తేదీన ఇక్కడికి రానున్నారని భావిస్తున్నారు. ఆయన తెలంగాణ పర్యటనలో ఇక్కడ పలు సభలు నిర్వహించనున్నారని అధికారుల అభిప్రాయం.

మలేషియా నిర్మాణానికి ప్రాతిపదిక కల్పన

అంగీకారం కుదిరిందనీ లండన్ రావలసిందనీ మలయా ప్రధానికి తంతి

లండన్, జులై 5

మలేషియా నిర్మాణానికి ఒప్పందపు ప్రాతిపదిక కుదర్చబడిందని ప్రస్తుతం లండన్‌లో బ్రిటిష్ ప్రతినిధులతోను సింగపూర్ ప్రతినిధులతోను సంప్రదింపులు సాగిస్తున్న మలయా ఉపప్రధాని టున్ అబ్దుల్ రజాక్ నేడు ప్రకటించాడు.

మలేషియా నిర్మాణానికి అనువైన ఒప్పందానికి మాము రావలసిందుకు సంతోషిస్తున్నాడ టూఅతడు మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌ను లండన్ రావలసి దిగారాడు తంతిపంపినట్లు వెల్లడించాడు. ఒప్పందానికి సంతకాలు మలయా ప్రధాని రావలసి ఉంటుంది.

అధిక వడితర వాక్కుల వ్యవహారములో సింగపూర్ ప్రతినిధి వర్గానికి మలేషియా నిర్మాణ ప్రతిపాదనలో పక్షపాతం కుదరనందున ఇటీవల ప్రతిష్టంభన ఏర్పడింది. చర్చలను వదిలిపెట్టి రావలసిందనీ సింగపూర్ లేకుండానే మలేషియా నిర్మాణానికి పూనుకోవలసిందనీ మలేషియా ప్రధాని ఒక పరిస్థితిలోనున్న ఉప ప్రధానికి తంతి యిచ్చినట్లు తెలిసింది.

నగరానికి జులై 12న మురార్జీ దేశాయి రాక

హైదరాబాదు, జులై 5

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి జులై 12వ తేదీన ఇక్కడికి రానున్నారని భావిస్తున్నారు. ఆయన తెలంగాణ పర్యటనలో ఇక్కడ పలు సభలు నిర్వహించనున్నారని అధికారుల అభిప్రాయం.

చైనా ఆక్రమిత భూభాగాన్ని వదులుకునే ప్రతిపాదన

పూర్తిగా నిరాధారమని భారతప్రతినిధి వివరణ

వాషింగ్టన్, జులై 5

చైనా భారత దేశంపై గత ఆకురాలు కాలంలో దాడిజరిపి ఆక్రమించుకొన్న భూభాగాన్ని దానికి శాశ్వతంగా వదలివేసే భారత ఉత్తర సరిహద్దు చైనా గుర్తించేలా చూడవలసిందిగా ప్రభుత్వం కోరవలసిందిగా ప్రధాని నెహ్రూను ఇక్కడి భారత రాయబార కార్యాలయం ప్రతినిధులకు ఖండించారు.

బాల్టిమోర్‌సన్ అనువర్తిత ఇట్టి ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని ఒక వార్త ప్రచారం చేసింది. ఈ ప్రతిపాదనను భారతప్రభుత్వంలోని సీనియర్ సభ్యులు బలపరుస్తున్నారని ఈ విధంగా 15 వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని చైనాకు దత్తం చేయదలుచుకున్నారని ఈ పత్రిక వ్రాసింది.

భారత దౌత్యకార్యాలయ ప్రతినిధి ఈ వార్త పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు.

రక్షణ నిధికి 16 లక్షలు వసూలు

(గోలకొండ పత్రిక విలేకరి)

మహబూబ్‌నగర్, జులై 5

మహబూబ్‌నగరం జిల్లా ప్రజలు 16 లక్షల రూపాయలు, 2157 బస్తాల బియ్యం కలెక్టరు శ్రీ [illegible] అందజేశారు.

ఈజిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని మించి వసూలు చేయబడింది.

జిల్లాలో చక్కెర విక్రయం

మహబూబ్‌నగరంలో చక్కెర కూపన్ ద్వారా యిచ్చు పద్ధతి మొదలైనది. చక్కెర జిల్లాలో ఎక్కువగా అమ్మబడుతున్నట్లు తెలుస్తున్నది. [illegible] చక్కెర ఎత్తకావలసి [illegible] పోవడం వల్ల [illegible] చక్కెర అమ్మబడుతున్నట్లు తెలుస్తున్నది. అవసరమున్న వారికి చక్కెర దొరుకుటలేదు. ప్రజలు అధిక యిబ్బందులకు గురికావలసి వచ్చుచున్నది. ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోగులపట్ల ప్రభుత్వ లేక డాక్టరు ప్రవర్తన

ఈ జిల్లా స్థానికమునకు చెందిన ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక లేక డాక్టరు వైద్యశాలకువచ్చే అనేక స్త్రీల యెడల కాఠిన్యతతో కఠినముగా ప్రవర్తన తీసుకొనుచున్నట్లు అనేక వార్తలు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియుచున్నది.

రాత్రినుండి చిట్యాలకు రోడ్డు నిర్మాణం

మర్రిగూడెం జిల్లాలో కొన్ని ప్రాంతము నుండి చిట్యాల వరకు రోడ్డు నిర్మించుటకు రీజనల్ కమిటీ నిర్ణయము నుండి 25 లేదు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

అల్జీరియా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవం

శ్రీ ఆర్. కె. నెహ్రూద్వారా భారత ప్రధాని శుభ సందేశం

అల్జీర్స్, జులై 5

అల్జీరియా స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గత అర్ధరాత్రి 101 తుపాకి గుండ్లు ప్రేల్చబడ్డాయి. రాత్రిలో జాతీయ జెండా కాల్చబడింది. నేడు అల్జీర్స్ నగరంలో సాగిన బ్రహ్మాండమైన ప్రజా విన్యాసాన్ని ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా తిలకించాడు. అల్జీరియా మిగ్ విమానాలు ఖూనా నినాదం కావించాయి.

ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి భారత ప్రతినిధిగా విశేష రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ అల్జీర్స్ చేరారు. అల్జీరియా వజలకు శుభాకాంక్షలు తెలుపుతూ

ప్రపంచ ఆహార కార్యక్రమానికి 50 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ, జులై 5

ఐక్యరాజ్యసమితి శాలూకు ఆహార వ్యవసాయ సంఘము సంకల్పించిన ప్రపంచ ఆహార కార్యక్రమానికి 50,00,000 డాలర్లు విరాళంగా ఇస్తానని వాగ్దానం చేసినది బ్రిటిష్ ప్రభుత్వము. ఇందు సగం మొత్తము నౌకల రవాణా ఖర్చుకు రొక్కంగా ఇస్తారు. మిగతా సగమూ వస్తురూపములో ఇస్తారు. ....

ఇంజను చెడిపోయి సముద్రంలో పడవ మునక

క్షేమంగా ఆర్గురు బెస్తవారు ఒడ్డుకు చేరిక

బొంబాయి, జులై 5

అరేబియా సముద్రంలో తుఫాను వల్ల తప్పి పోయిన ఆర్గురు బెస్తవారు ఇక్కడికి 40 మైళ్ళు ఉత్తరంగాకల బాస్సెన్ సమీపంలో ఒడ్డుకు క్షేమంగా చేరుకో గలిగారు.

గత మంగళవారం పళ్ళిను బొంబాయిలోని వుర్లీ బీచ్ నుండి ఆర్గురి చొప్పున బెస్తవారి రెండు జట్టు రెండు డిసెల్ బోట్లలో చేపలు పట్టడానికై సముద్రంలో వెళ్ళినవి. దీనిలో ఒకటి మధ్య సముద్రంలో ఇంజను చెడిపోయి ఏమైందో తెలియదు. ఈ బోటులోని వారు ఈదుకుంటూ బాస్సెన్‌కు చేరుకున్నారు.

—....

మహాకాళి దేవాలయంలో సాత్విక పూజ

సికింద్రాబాదు, జులై 5

మహాకాళి దేవాలయంలో తేది 7 జులై ఆదివారం ఉదయం గం॥ 10 నుండి సాయంత్రం గం॥ 4 వరకు సాత్విక పూజ జరుగుతుంది.

కావలెను

యోగ్యులైన టర్నర్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అనుభవజ్ఞులైన వారు మాత్రమే పూర్తి వివరములతో

హైదరాబాద్

రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెని

అబిడ్ రోడ్, హైదరాబాద్‌కు దరఖాస్తులు పంపవలెను.

కావలెను

యోగ్యులైన ఎలక్ట్రిషియన్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 100 H. P. 45 H. P. ఎలక్ట్రిక్ మోటార్ల నిర్వహించగలిగి యుండవలెను. అనుభవజ్ఞులైన వారు మాత్రమే పూర్తి వివరములతో

హైదరాబాద్

రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెని

అబిడ్ రోడ్, హైదరాబాద్‌కు దరఖాస్తులు పంపవలెను.

దివాన్ దేవిడి వద్ద

7-7-63 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ వేలం

పెద్ద మొత్తంలో గలరంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ జింక్ షీట్లు, ఐరన్ కమ్ములు, గడ్డర్లు నిర్మాణపు వస్తువులు ఫర్నిచర్, కార్పెట్, డ్యూరీలు, సైకిళ్ళు గృహోపకరణ వస్తువులు.

సేల్ తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్: ఫోన్: 44111.

మహాకాళిజాతర సందర్భమున ప్రత్యేక ఆటలు; ఉదయం 10-30 గం॥

ప్యారడైజ్ టాకీసులో

రాష్ట్రపతిచే బహుమతిన పొందిన

రవుమా పిక్చర్స్

నిత్యకల్యాణం పచ్చతోరణం

(తెలుగు)

పటినటులు:-

కృష్ణకుమారి, సంధ్య, సూర్యకాంతం, రాజశ్రీ, సి.ఎస్.ఆర్. చలం, రమణారెడ్డి, గుమ్మడి

శోభకృత్ సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ
రా 8-25 మూల ప 1-20
ప వ 11-37 మొ: 1-20 వరకు
రా వ 11-25 మొ: 1-6 వరకు
(శాలివాహనశకము: 15-4-1885)
6-7-1963 శనివారము

> "జననాథ మనోధారణ యును ప్రాణాయామ విధియు నుపయోగ్యములై చను నిర్గుణమును సగుణంబును ననఁగా రెండు తంత్రములు యోగమునన్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

6 జూలై 1963

శని వారము

ప్రాంతీయ అసమానత్వము

—(o)—

మదరాసు రాష్ట్రంలోని భారీ బాయిలర్స్ ఫ్యాక్టరీకి అనుబంధముగా తిరుచురాపల్లి సమీపాన తిరువెంబూరులో స్థాపించబడిన సాంకేతిక శిక్షణాలయానికి ప్రారంభోత్సవము జరిపిన సందర్భమున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగములో ప్రాంతీయ అసమానత్వమును గురించి ప్రత్యేకముగా నొక్కి చెప్పినారు. తిరువెంబూరు సాంకేతిక శిక్షణాలయానికి ప్రారంభోత్సవము జరుపుచు పారిశ్రామిక అభివృద్ధి రంగమున ప్రాంతీయ అసమానత్వమును వెంటనే తొలగించవలసి యున్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు అభిప్రాయపడినారు. పారిశ్రామిక రంగమున ప్రాంతీయ అసమానత్వమును గురించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వెల్లడించిన అభిప్రాయాలు మిక్కిలి సమంజసముగా నున్నవని చెప్పవచ్చును. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పారిశ్రామిక రంగములోని ప్రాంతీయ అసమానత్వమును గూర్చి ప్రత్యేకముగా వివరించి చెప్పవలసిన అవసరము లేదు. అందుచేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రాంతీయ అసమానత్వమును గూర్చి వెల్లడించిన అభిప్రాయాలు అనుభవ పూర్వకమైనవి; యిన్ని సంవత్సరాల నుండి మన రాష్ట్రము యెదుర్కొంటున్న యిబ్బందులను గుర్తించి, మన అవసరాలను గమనించి, రాష్ట్రములో జరుగవలసిన పారిశ్రామికాభివృద్ధి అవశ్యకతను మనము ఉద్ఘాటించుట జరుగుచున్నది. అందులోగాని అందులో అసహజమైనది యేమియును లేదు.

రెండు పంచవర్ష ప్రణాళికలు ముగిసినవి; మూడవ ప్రణాళిక మూడవసంవత్సరములో అడుగు పెట్టినది; దేశములో పారిశ్రామికాది రంగాలలో బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుచున్నదని అభిజ్ఞులు అంటున్నారు. ఆర్థికప్రగతి జరుగుతున్నదనడములో యెవరికిని సందేహములేదు. కాని యీ ప్రగతి దేశమంతటా జరుగుట లేదు. ఈ బ్రహ్మాండమైన పురోగతి ఫలితము దేశములోని అన్ని రాష్ట్రాలకు, అందరు ప్రజలకు సమానముగా లభ్యమగుటలేదు. నోరు ఉన్నవాళ్లకే ఊరు అప్పచెప్పబడినట్లు యేవో కొన్ని రాష్ట్రాలలో మాత్రమే ప్రాజెక్టులు, పరిశ్రమలు కేంద్రీకరింపబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రణాళిక అభివృద్ధి ప్రారంభమై పన్నెండు సంవత్సరాలు గడచినా ఒక్క భారీ పరిశ్రమ గూడ దక్కలేదు. లేక లేక దొరికిన రామచంద్రపురం విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ రగడ అందరికిని తెలిసినదే. మనం భారీ పరిశ్రమలు కావలెనని అడిగినప్పుడు మీ రాష్ట్రములో విద్యుచ్ఛక్తిగాని, ముడి సరుకుగాని తగినంతగా లభించదని జవాబుచెప్పి తప్పించుకొనుట అలవాటైపోయినది. కాని ముడి సరుకులు శ్రేష్ఠమైనవి దొరికినా దొరకకపోయినా, పరిశ్రమ స్థాపన లాభప్రదమైనా కాకపోయినా ఒకదాని వెనుక మరొకటి అనేక భారీ పరిశ్రమలను మన పొరుగు రాష్ట్రాలలో స్థాపించుచున్నారు.

తిరువెంబూరు సాంకేతిక శిక్షణాలయము ప్రారంభోత్సవము సందర్భమున కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి గారు మరొక మాటను సెలవిచ్చినారు; యే రాష్ట్రములో స్థాపించబడినా భారీపరిశ్రమలు జాతీయపరిశ్రమలని, జాతీయ సమైక్యతకు చిహ్నములని, యీ పరిశ్రమలలో వివిధ రాష్ట్రాల వారు పని చేయడము వలన జాతీయతా దృక్పథము యేర్పడగలదని ఆయన అభిప్రాయము. సూత్రప్రాయముగా ఆలోచించినప్పుడు యీ మాటలకు అభ్యంతరము చెప్పవలసిన పని లేదు. అయితే పరిశ్రమస్థాపించబడిన ప్రాంతము వారికి అనగా స్థానికులకు తగినంత ప్రాతినిధ్యము లభించకపోయినచో తీవ్రమైనఅసంతృప్తి చెలరేగ గలదు; అందువలన జాతీయ సమైక్యతకు దెబ్బతగిలే ప్రమాదముకూడా లేకపోలేదు, ఆచరణాత్మకముగాని మాటలను చెప్పడముకంటె పారిశ్రామిక అభివృద్ధి రంగములో రోజు రోజుకు అధికమగుచున్న ప్రాంతీయ అసమానత్వాన్ని తొలగించుటకు సత్వరచర్యలను తీసుకొనుట అత్యవసరము. జాతీయ సమైక్యతకు అంతకన్న మంచి మార్గము మరొకటి ఉండదు.

పశ్చిమ పాకిస్తాన్ స్పీకర్‌పై అవిశ్వాస ప్రకటన

రావల్పిండి, జులై 5

లాహోర్ లో సమావేశమైన పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ స్పీకరు మొహినుల్‌హక్ సిద్ధిఖిపై విశ్వాస రాహిత్యాన్ని ప్రకటించింది. విశ్వాస రాహిత్య తీర్మానానికి అనుకూలముగా 140 ఓట్లు, ప్రతికూలముగా రెండు ఓట్లు వచ్చాయి. పశ్చిమ పాకిస్తాన్ శాసనసభ యొక్క సంఖ్యాబలం 154.

—....

ఉత్తర భారతానికి మిడుతల బెడద

న్యూఢిల్లీ, జులై 5

ఉత్తర పాకిస్తాన్‌లో మిడుతలు ఇంకా ఎక్కువై ఆగ్నేయంగా గానీ దక్షిణంగాగానీ పంజాబ్, రాజస్థాన్‌ల లోనికి వచ్చే సూచనలున్నవి. లండన్ లోని ఎడారి మిడుతల నివారణ వర్ధతుల కేంద్రం మళ్ళీ ప్రకటించినది. ఇటీవల సంభవించిన తుఫాన్‌లో దక్షిణ అరేబియాలోకి వచ్చిన మిడుతలు ఎక్కువై యెమెన్‌లోనికి వెళ్ళే ప్రమాదం ఉన్నది.

గతమేలోనూ, జూన్‌లోనూ ఇండియాలో మిడుతలు లేవు.

....—

నగరానికి కేంద్ర మంత్రి రాక

హైదరాబాదు, జులై 5

నౌకా విషయాల కేంద్ర మంత్రి శ్రీ రాజ్ బహద్దూర్ 1963 జులై 21వ తేదీన ఉదయం 9-25 గంటలకు విమానంలో ఢిల్లీ నుంచి హైద్రాబాదుకు వస్తారు. మర్నాడు ఉదయము 10 05గంటలకు మద్రాసుకు వెళ్తారు. శ్రీ రాజ్ బహద్దూర్ నగరంలో లేక్‌వ్యూ అతిథిగృహంలో బసచేస్తారు.

శాస్త్రీయపద్ధతులకు అనుభవాన్ని మేళవించి అధిక ఆహారోత్పత్తిసల్పాలి

జోగిపేటలో శ్రీ అనంతరామన్ ఉద్బోధ

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, జులై 5

జోగిపేట పంచాయతీ సమితికి రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యులు శ్రీ అనంతరామన్ జూన్ 30 వ వచ్చారు. డి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎస్. లక్ష్మారెడ్డి సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రయ్య పురపాలకసంఘాధ్యక్షులు శ్రీ లింగారెడ్డి గ్రామసర్పంచులు పురప్రముఖులు వీరికి స్వాగత మిచ్చారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ చంద్రయ్య స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు. ఆ తరువాత స్థానిక ప్రముఖులను పరిచయము చేశారు. వీరివెంట మెదకు జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎన్. శాస్త్రి, డిప్టీకలక్టరు మెదకుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి జిల్లాపంచాయతీ ఆఫీసరు జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుతదితరులుకూడావచ్చారు. శ్రీ అనంతరామన్ సమితికి చెందిన మనుసానిపల్లి గ్రామపంచాయతీకివెళ్ళి అక్కడ జరిగిన అభివృద్ధిపనులను చిత్తనపుకోడె, ఆంబోతును వ్యవసాయపరికరాలను తిలకించి వాటిని ఏవిధముగా ఉపయోగిస్తున్నారో తెలుసుకొన్నారు వారికి సలహాలుకూడా ఇచ్చారు.

జిల్లాకులో ఆదర్శగ్రామముగా రూపొందిన మన్నవలను పొందిబహుమతిని పొందిన నేరడిగుంట గ్రామపంచాయతీవారు ప్రదర్శించారు. అక్కడ జరిగిన రోడ్డు నిర్మాణములను కుంటల మరమ్మతులను యువజన సంఘాన్నిమహిళామండలిలో జరిగిన కుట్టుపనులను తిలకించి ప్రశంసించారు. జోగిపేట ఉన్నిపారిశ్రామిక సంఘాన్ని తిలకించి అందులో తయారు అయిన నాణ్యమైనగుడ్డలను తిలకించి ప్రశంసించారు.

పంచాయతీసమితి భవనములో ప్రసంగిస్తూ చైనా దురాక్రమణ ప్రతిఘటనకు ప్రజలునిర్వర్తించవలసిన విధులను తెలిపారు.

రైతులకు సంబంధించిన విషయములు చెపుతూ మంచిపశువులు పెంచి విత్తనాలువాడి శాస్త్రీయ పద్ధతుల ద్వారానేగాక అనుభవ పూర్వకంగా అధికాహారోత్పత్తిని పెంపొందించి దేశమును పటిష్ఠము చేయాలని ఉద్బోధించారు.

గ్రామపంచాయతీలు పన్నులు వేయాలి. వేసిన పన్నులు సక్రమంగా వసూలుచేసి గ్రామసభలు చేయాలి ప్రజల అభిప్రాయాన్ని స్వీకరించాలి. అందరుకలిసి అభివృద్ధి పనుల గురించి ఆలోచించి నిధులను ఖర్చు చేయాలి అని హితవు చెప్పారు.

పిల్లల విద్యగురించి తలిదండ్రులు శ్రద్ధవహించాలి అని ఉద్బోధించారు.

సహకార సంఘాలను నెలకొలుపుకొని వాటిద్వారా లాభపడాలని దేశమును పారిశ్రామికముగా ముందుకు తీసుకపోవాలని చెపుతూ జోగిపేట ఉన్నిసంఘము చేసిన కృషి ఆదర్శనీయమని ప్రస్తుతించారు. అధికారులు, అనధికారులుకలిసికటుకా పనిచేయవలసిన కర్తవ్యమును విపులీకరించారు.

సమితి ఉపాధ్యక్షులు ధన్యవాదములు తెలిపిన అనంతరము సమావేశము ముగించిరి.

గిరిజనాభివృద్ధి బ్లాకులు

హైద్రాబాదు, జులై 5

తూర్పుగోదావరి జిల్లాలోని అడ్డతీగెల బ్లాకును, ఖమ్మం జిల్లాలోని భద్రాచలం బ్లాకును గిరిజనాభివృద్ధి బ్లాకులుగా మార్చడానికి 1963-64వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరి ఇచ్చింది. 1963 ఏప్రిల్ మొదటి తేదీనుంచి ఈ మార్పు అమల్లోనికి వచ్చినట్లు పరిగణిస్తారు.

హత్యానేరానికి ఒకని ఉరితీత

అనంతపురం, జులై 5

అనంతపురం జిల్లా, కదిరితాలూకా పాలెవనెళ్ళపల్లి గ్రామవాస్తవ్యుడు పిలార్ సాహెబ్ కుమారుడైన షేకు మొహమ్మద్ హుస్సేన్ అనునాతనికి. అతడు పాలెవనెళ్లపల్లి కాపురస్తుడు జాబాసాహెబ్ కుమార్తె జన్నేబీని హత్యచేసిన నేరానికి అనంతపురం సెషన్స్ జడ్జి మరణశిక్ష విధించారు. ఈ శిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఖాయపరిచిన మీదట నిందితుడిని రాజమండ్రి సెంట్రల్ జైలులో 1963 జూన్ 22వ తేదీన ఉరితీశారు. ఈ హత్య 1962 మే 5వ తేదీన జరిగింది.

సైనికులతో సునీల్ దత్, నర్గీస్ ప్రభృతులు

న్యూఢిల్లీ, జులై 4

బొంబాయిలోని ప్రఖ్యాత సినిమా కళాకారులు 12 మంది లడఖులోని అగ్రస్థావరాలలో జవాన్లతో చాలా రోజులుగడిపి యిటీవల తిరిగి వచ్చారు. "ఆరంభంలోకొన్ని కష్టాలు ఎదురైనా యిది నిజంగా చేయవలసిన ప్రయాణం" అని ప్రజాదరణను యెక్కువగా చూరగొన్న సునీల్ దత్ తిరిగి వచ్చిన తర్వాత అన్నారు.

మొదటి రోజున నర్గీస్, మధుమతి, షమ్మీ, గిర్ ప్రభృతులు లే నగరంలో బజారులో వెళ్లుతుండగా ప్రజలువారిని వెంటనే గుర్తుపట్టి, వారిచుట్టూ గుమిగూడారు. ఆ సాయంకాలం విమాన దళ సిబ్బందితో వీరు భోజనం చేశారు. అప్పటి కార్యక్రమంలో పాటలు పాడటం ఒక అంశం. తలత్‌మహమూద్, ప్రేమ్‌ధావన్‌లతోపోటీగాఅక్కడివారు పాటలు పాడారు.

బొంబాయి నుంచి ప్రయాణమై వెళ్ళిన నాల్గవ రోజున, అంటే వీరు లేహ్‌లోవున్న రెండవ రోజున, ఈ కళాకారులు 11,000 అడుగుల ఎత్తులో, అక్కడి వాతావరణానికిపూర్తిగా అలవాటు పడకముందే. సంగీత, నృత్య హాస్యప్రదర్శనాలనిచ్చారు. సునీల్ దత్, ఆయనభార్య నర్గీస్, అన్వార్, షమ్మీల హాస్యప్రదర్శనాన్నిచూచి జవాన్‌లు పొట్టలు చెక్కలయ్యేట్టు నవ్వారు. హాస్యనటుడు భల్లా, పండుని వేషము వేసి అందరినీ ఆనందభరితుల్నిచేశాడు. మనోహర్ దీపక్, మధుమతి నిర్వహించిన పంటకోత నృత్యాన్ని దర్శించటానికి జనం తొక్కిసలాడారు. లేకబయటగా జరిగిన ప్రదర్శనంలో ఇద్దరు జవానులు, ఇటీవల చైనా వారితోజరిగిన పోరాటానికి సంబంధించిపద్యాలు చదివి సునీల్ దత్ నుంచి ఫౌంటెన్ పెన్నులను బహుమతిగా పొందారు. ఈ సినిమా కళాకారులకు జవాన్‌లు యిచ్చిన విందులో ఆ జవాన్లే భంగ్రా నృత్య ప్రదర్శనాన్ని యిచ్చారు. ఈ సినిమా కళాకారులు సైనిక ఆస్పత్రిని దర్శించారు. అక్కడ తలత్‌మహమూద్, ప్రేమ్‌ధావన్ పాటలు పాడి రోగులను సంతోషపెట్టారు. ఈ కళాకారులు జవాన్లకు కొన్ని బహుమతులను గూడా యిచ్చారు.

ప్రభుత్వ బంగారు కంట్రోలు నిబంధనలు

చైనావారి దొంగ బంగారపు వ్యాపారముపై

దెబ్బతీశాయని శ్రీమతి సిన్హా

పాట్నా, జులై 5

బంగారము అక్రమరవాణా చైనావారి పెద్ద వ్యాపారాలలో ఒకటని భారత ప్రభుత్వ బంగారు కంట్రోలు విధానమువల్ల చైనాకు నేరుగా దెబ్బతగిలిందని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరిసిన్హా ఇక్కడ సూచించారు.

చైనా అంతర్జాతీయ సంస్థ సభ్యదేశముకాదు అందువల్ల అది ఎట్టి అంతర్జాతీయ నిబంధనలనైనా సులభముగా ఉల్లంఘించగలదన్నారు వీరు. అందువల్లనే హాంగ్‌కాంగ్ మాకావులు బంగారము దొంగచాటు రవాణా కేంద్రాలుగా వర్ధిల్లుతున్నాయన్నారు. భారత ప్రభుత్వం బంగారు కంట్రోలు నిబంధల అమలు పరచిన తరువాత హాంగ్‌కాంగ్ మాకావులలో బంగారము బ్లాకు మార్కెటు వ్యాపారము చాలా తగ్గిందని శ్రీమతి తారకేశ్వరిసిన్హా చెప్పారు. ప్రభుత్వ బంగారు కంట్రోలు నిబంధనల వ్యతిరేకించడము చైనాకు తోడ్పడినటులు దాని ప్రయోజనాల బలపరచినటులనే కాగలదు. .....

ఉరిశిక్ష

ప్రశ్నావళికి జవాబులు

పంపేందుకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 5

ఉరిశిక్ష రద్దును గురించి న్యాయశాస్త్ర విచారణ సంఘము జారీచేసిన ప్రశ్నావళికి సమాధానాలు పంపేందుకు గడువు 1963 జులై 31వ తేదీ వరకు పొడిగించబడిందని ఈ వాళ అధికారముగా ప్రకటించబడింది.

ఈ విషయమై తమ అభిప్రాయాలు తెలుపగోరే వ్యక్తులూ, సంస్థలూ తమ సమాధానాలను "అడిషనల్ డ్రాఫ్ట్స్‌మన్, లాకమిషన్, 5 జోర్‌బాగ్, న్యూఢిల్లీ-3" అనే చిరునామాకు పంపాలి.

—....

విద్యకు గూడా ఫైనాన్స్ కార్పొరేషన్

తిరుచినాపల్లి, జులై 5

ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు వలె ప్రయివేటు పార్టీలు, కళాశాల స్థాపించడానికై రుణాలు ఇవ్వడానికి ఎజుకేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పరుస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ఇక్కడ అభిప్రాయపడినారు.

కేంద్ర సహకార బ్యాంకుల ప్రగతి

న్యూఢిల్లీ, జులై 5

కేంద్ర సహకార బ్యాంకుల పునర్వ్యవస్థీకరణ 1961-62 లో గూడా కొనసాగినది. అట్టి సంస్థలు 387 వున్నాయి. ఆ క్రిందటేడుకన్న యివి మూడుతక్కువ. అధికముగావున్న బ్యాంకులన్నింటినీ విలీనంచేసి, ప్రతి జిల్లాకు ఒక కేంద్రబ్యాంకు వుండాలన్న వుద్దేశంతో కొత్తవాటిని అరంభించారు.

ఈ 387 బ్యాంకులలోను 10 పారిశ్రామిక సహకార బ్యాంకులు, 5 తాలూకా సహకార బ్యాంకులు.

మహారాష్ట్రలో ఈ కేంద్ర సహకార బ్యాంకులు ఎక్కువగా తగ్గిపోయాయి ఆ రాష్ట్రములో 1960-61 లో 36బ్యాంకులు వుండగా 1961-62 కు అవి 26 కు తగ్గాయి. బీహారులో ఒకే ఒకటి తగ్గింది. ఆ రాష్ట్రములో 1960-61లో 36 వుండగా 1961-62 కు అవి 35 కు తగ్గాయి.

అయితే, ఈ కాలములో మధ్యప్రదేశ్ ఉత్తరప్రదేశ్‌లో బ్యాంకులు వరుసగా 48 నుంచి 54 కు, 54 నుంచి 56 కు పెరిగాయి.

కేంద్ర బ్యాంకులను దిట్టపరచటముతో వాటి వాటాధనం, నిర్వహణ పెట్టుబడి, డిపాజిట్లు పెరిగాయి. 1960-61 నుంచి 1961-62 మధ్య కాలములో వాటాధనం రూ 38.92 కోట్లనుంచి రూ 47.64 కోట్లకు, నిర్వహణ పెట్టుబడి రూ 304.05కోట్ల నుంచి రూ 352.44 కోట్లకు పెరిగాయి.

ఈ యేడాదిలో కేంద్రబ్యాంకులు 10 తగ్గినా మహారాష్ట్రలో నిర్వహణ పెట్టుబడి రూ 52.61 కోట్లనుంచి (1960-61) రూ 70.85 కోట్లకు (1961-62) పెరగటం ముఖ్యమైన విషయం.

మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లోని కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణ పెట్టుబడిగూడా బాగా పెరిగింది. మధ్యప్రదేశ్‌లోని కేంద్ర బ్యాంకుల నిర్వహణ పెట్టుబడి రూ 24 కోట్లనుంచి (1960-61) రూ 28.15 కోట్లకు [1961-62] పెరిగింది. అదేవిధముగా ఉత్తరప్రదేశ్‌లోగూడా కేంద్రబ్యాంకుల నిర్వహణ పెట్టుబడి రూ 32.10 కోట్లనుంచిరూ39.80కోట్లకుపెరిగింది.

ఒక్క అస్సాములోతప్ప అన్ని రాష్ట్రాలలోని కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణ పెట్టుబడి యీ సంవత్సరంలో పెరిగింది. ఆంధ్రప్రదేశ్ గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలోని సహకార బ్యాంకుల నిర్వహణ పెట్టుబడి రూ 3 కోట్లకుపైగా పెరిగింది. మద్రాసుబ్యాంకు నిర్వహ పెట్టుబడి రూ 11 కోట్లకుపైగా పెరిగింది.

కేంద్ర సహకార బ్యాంకులు రూ 28 కోట్లకుపైగా అధికముగా అప్పులను యిచ్చాయి. ఈ బ్యాంకులు 1960-61 లో రూ 354.38 కోట్లు అప్పులు యివ్వగా 1961-62 లో అది రూ 382.87 కోట్లకు పెరిగింది.

మహారాష్ట్ర, గుజరాత్, మద్రాసు రాష్ట్రాలలోని బ్యాంకులు వరుసగా రు. 94.28కోట్లు, రు. 71.48 కోట్లు, రు.56.42కోట్లు అప్పులు ఇచ్చాయి. మొత్తం అడ్వాన్సులలో యివి సుమారు 60శాతం వున్నాయి.

ప్రతి బ్యాంకు యొక్క సరాసరి నిర్వహణ పెట్టుబడి అవి యిచ్చిన సరాసరి అప్పులు పెరిగాయి. అదనముగా వున్న బ్యాంకులను విలీనముచేయటమే దీనికి కారణం.

1961-62లో కేంద్ర బ్యాంకుల నిర్వహణపెట్టుబడితీరును పరిశీలించగా దానిలో వాటాధనం, అప్పుల భాగం పెరుగుతున్నట్లు తేలింది. ——

రెవెన్యూశాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జులై 8వ తేదీన ఉదయం 10-30 గంటలకు కారులో బయలుదేరి రామచంద్రాపురం వెళ్తారు, అదేరోజు రాత్రి 2-30 గంటలకు నగరానికి తిరిగివస్తారు.

రు. 515 వేల బోనసు

నాగపూర్, జులై 5

విదర్భలోని బల్లార్‌పూర్ పేపరు మిల్సు కార్మికులు 12 వందలమంది ఈ సంవత్సరం రు. 515వేల 1961-62 సంవత్సరం బోనసుగా పొందుతారు.

ముఖ్యమంత్రి డా॥ ఎన్. సంజీవ రెడ్డి అమనగల్లులో ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికై జులై 6 సాయంకాలం 3-30 గంటలకు కారులో హైదరాబాదునుండి బయలుదేరి వెళ్తారు, అదేరోజు రాత్రి 10-30 గంటలకు తిరిగి హైదరాబాదు చేరుకుంటారు.

8 వ మహత్తర సంయుక్త వారము!

అనురాగ పరాగమే

జీవన సరాగం

రఘురాం (గుమ్మడి)

తన మనస్సు తండ్రికి విప్పిచెప్పే ధైర్యంలేక లోపాయికారిగా కాబోయే మామగారు నారాయణకు డబ్బు సాయంచేసి ఎలాగో తను కోరుకొన్న జానకిని పెళ్ళి చేసుకున్నాడు కాని నగల విషయంలో మోసం బయటపడ్డప్పుడు అందులో భార్యకు కూడా వాటావు దని వుద్దేశ పడతాడు. తండ్రి జానకిని ఇంటినుంచి గెంటేస్తున్నా ధైర్యంలేక తండ్రినే సమర్థిస్తాడు. తర్వాత తండ్రిమాట కోసమే ముకుందు కుమార్తె దుర్గను రెండవ భార్యగా స్వీకరిస్తాడు. అనురాగంతో పాటు అభిమానం కూడ ఈతనిలో భాగం పంచుకొన్న కారణాన జీవితంలో సుఖ శాంతులకు కోచుకోలేదు....

అనురూపా వారి:

అనురాగం

తారాగణం: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, జానకి, హరనాథ్, వాసంతి, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, చలం, నాగయ్య, కె. వి. ఎస్. శర్మ, వై. వి. రాజు.

దర్శకుడు: రామినీడు. మాటలు: ఆత్రేయ.

పాటలు:

ఆత్రేయ, మల్లాది, కొసరాజు, నారాయణరెడ్డి.

సంగీతం: పెండ్యాల. ఛాయ: సి. నాగేశ్వరరావు.

నిర్మాణం: టి. హనుమంతరావు, డి. సూర్యనారాయణ

సాగర్ (హైద్రాబాద్) ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డు) (సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మహాంకాళి జాతర సందర్భంలో ప్యారడైజ్‌టాకీసులో ఆదివారం రాత్రి 1-0 గం. ప్రత్యేక ఆట.

మరియు లక్ష్మి-వరంగల్. ప్రభాత్-నిజామాబాద్

(S. K. P) —వాణీ రిలీజ్.

6 వ మహత్తర సంయుక్త వారం!

ఎల్లప్పుడు కుటుంబములకు ఉత్తమ గాథ, స్త్రీ పవిత్రతేమ, త్యాగముల చిత్రించిన గొప్ప చిత్రం.

చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీ చాణక్య.

దీపక్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం.

రాజేశ్వర్‌లో ఆదివారం, సోమవారం ఉ॥ 10-30 కు ప్రత్యేక ఆటలు!

మరియు రామా—వరంగల్

—చిత్రలోక్ విడుదల.

నాగపూర్‌కు అక్రమంగా ఆల్కహాల్ ద్రవం రవాణా

ముగ్గురు వ్యక్తుల అరెస్టు

హైద్రాబాద్, జులై 5

85 శాతం ఆల్కహాల్ వున్న ఒక టింక్చర్ టాయిలెట్ ద్రవం అక్రమంగా సంపాదించి తగు లైసెన్సు లేకుండానే నాగపూరుకు కారులో చేరవేస్తున్న ముగ్గురిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

కారులో ఆల్కహాల్ ద్రవాన్ని నాగపూరుకు తీసుకపోతున్న వారు అతివేగంగా కారు నడుపుతుండగా ట్రాఫిక్ పోలీసు కారు వారిని అదుపుచేయ త్నించారు, కాని కారు ఆగలేదు. పోలీసు కారు వెంటబడి దానిని పొరుకపుచ్చుకొని దాని వెనుక ప్రక్కన ఎక్కాడు. ఇదంతా గమనించిన పోలీసు వైర్లెస్ శకటం వారు, ఒక టాక్సీ, రెండు స్కూటర్లు ఆ కారు వెంట పడ్డాయి. రెండు మైళ్ళు వెంట పడగా పల్లికు గార్డెన్స్ సమీపాన కారును ఆపగలిగారు.

గాయపడిన పోలీసును ఆసుపత్రిలో చేర్చారు.



హైదాబాద్-ఎ

ఆదివారం జులై 7

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-45 భక్తి రంజని (విజయవాడ నుండి రేలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీతశిక్షణ విజయవాడ నుండిరేలే), 7-30 అమరవాణి, 7-45 ఎ. కె. కోర్లే: ఖయాల్, 8-00 ఆ-వా, 8-15 దేశభక్తి పాటలు: కె. వి. కె. మోహనరాజు బృందం, 8-30 ఎ. కె. కోర్లేకుమార్: ఖయాల్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 బడ్జెంకేలిటీ, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సంగీత సంగీత, 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం, 3-00 విజయవాడ వలె, 4-00 ప్రసార సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 [illegible] సమీక్ష (ఉర్దూ), 7-25 విశ్రామ సంగీతము, 7-30 వి. ఆర్. వార్తలు తరువాత "అమూల్ మైలురాళ్ళు" అను అంశ ప్రసంగమునకు ఉర్దూ అనువాదము అన్నారు, 7-40 విశ్రామ సంగీత, 7-45 హైదరాబాద్ వి వలె, 8-00 చిత్రసీమ: 8-30 [illegible] నుండి రేలే, 8-40 [illegible], 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రేలే, 9-45 హైదరాబాద్ వి వలె, 10-00 ఎ. కె. కోర్లే: ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదాబాద్-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 సేలం డి. కెల్లా అయ్యంగారు పి. కుప్పుస్వామి: వయోలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగము, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 డి. కె. పట్టమ్మాళ్, 2-20 హైదరాబాదు ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్ళు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి, 7-45 తె-వా-నిన్న, నేడు: నవతైనాలో విద్య డా॥ సి. పి. రామస్వామి అయ్యరు ఆంగ్ల ప్రసంగంకు తెలుగు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 సంగీతామృతం: విజయమూరి వరదరాజ అయ్యంగారు, 10-30 హైద్రాబాదు ఎవలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషము, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (హైదరాబాదు నుండి రేలే), 7-45 త్యాగరాజ కృతి సమాహ్నాయం: టి. బృంద, టి. ముక్త, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఎస్. వి. ఎస్. నారాయణన్, 1-00 రంగవల్లి, [హైదరాబాదు నుండి రేలే], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 వాఘీర నాటిక జోరీ నరసింహశాస్త్రి నవల నాధారముగా రచన, నిర్వహణ: బుద్ధారపనలింగేశ్వరరావు, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయోలిన్, ద్వారం మంగతాయారు: వయోలిన్, దండమూడి రామమోహన రావు: మృదంగం, 8-30 ఢిల్లీ నుండి రేలే, 8-40 ఫిల్మ్ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-30 ఢిల్లీ నుండి రేలే, 9-45 లలిత సంగీతం: పి. సూర్యారావు, 10-00 ఎస్. వి. ఎస్. నారాయణన్, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు

రింగోజోన్

RINGOZONE

RING WORM OINTMENT

జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

సికింద్రాబాద్‌లో మనోహర్ టాకీసు ఎదుట సెంట్ మార్కీస్ రోడ్‌లో ప్రముఖ వ్యాపార కేంద్రమునందు నెలకు రు. 335/- కిరాయ వచ్చుచున్న అధునాతనమైన రెండంతస్తుల బిల్డింగ్ నం: 8-2-245 నుండి 247 వరకు

13-7-1968 శనివారం ఉ॥ 10-00 గం.

వేలంలో అమ్మబడును

పై బిల్డింగ్, మల్లీలకు సమీపమున ఒక ప్లాట్‌తో 5 మల్లీలు మరియు పై అంతస్తులు కలిగి విశాలమైన మరియు మామూలు నివాసావసరముల అన్ని సౌకర్యములు గలిగియున్నది. 5 మల్లీలకు పూర్వపు కిరాయ నెలకు రు. 185/- వస్తున్నది. పై అంతస్తు, రియర్ ప్లాట్ ఖాళీగావుండి కొన్నవారికి స్వాధీన పరుచబడును. వేలం ప్రదేశమున ఎక్కువ పాటదారు పేర అమ్మకం జరుపబడును.

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ప్రభుత్వ, పబ్లిక్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి: హైద్రాబాద్ ఫోన్: 44111.

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ- డోర్నకల్ డబ్లింగ్, సెంట్రల్ రైల్వే, డోర్నకల్‌చే సీల్డుకవర్లలో టెండర్లు 5-8-1968 మధ్యాహ్నం 15-0 గం॥ వరకు అందునట్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరము	అంచనా పరిమాణం హండ్రెడ్ వెయిట్స్	చెల్లించవలసిన ధరావతు పైకం రు.
1.	పావటపల్లి అండ్ ఖమ్మం మధ్యన టెండర్ షెడ్యూలులో చూపబడిన మైలేజి వద్ద ఇంజనీర్‌చే సూచించబడిన ప్రకారం రైల్వేలైను వెంట అన్నిటిలోను, రాయల్టీసుముతో సహా 2వ గేజ్ చేతితో లేక మెషిన్‌తో పనులగొట్టబడిన హార్డ్‌జోన్ బ్యాలెస్టు సప్లయిచేసి కుప్పవేయుట.	3,50,000/-	3,540/-

షెడ్యూలు కలిగియున్న టెండర్‌ఫారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ- డోర్నకల్ డబ్లింగ్, సెంట్రల్ రైల్వే నుండి పోస్టుద్వారా 26-7-68 వరకు వ్యక్తిగతంగా 1-8-1968 వరకు పనికి రు. 2/- చెల్లించి పొందవచ్చును. యీ పైకం వాపసు యివ్వబడదు.

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది

శిరోజములు మెరవైకిఎత్తుగా దువ్వినవరేకితో పట్టుకోండి. పేడమరేకైన కుడి రేకు వుంటే శిరోజములను పైకి నడవడిసి కుడివైపుకు మరిపెట్టి తుట్లగాతుట్టి చెరకకుండా పేన్లు గుర్తువలెను మిగతా శిరోజములను మరిపెట్టి అ నుట్ల తుట్టా కుడివైపుకు తుట్టి దగ్గరను దుట్ల త్రిందకు దోపవలెను.

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ 'కల్పన'

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

సల్గొండ జిల్లా ప్రగతి

గ్రామీణ స్వచ్ఛంద దళాలచే చెరువు మరమ్మతు

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు స్థాపించడంలో గ్రామీణుల దృష్టిలో ఏతో మార్పు వచ్చింది. ప్రణాళికా కార్యక్రమాలను పారదర్శిచడానికి, ఆచరణలో పెట్టడానికి పంచాయతీరాజ్ సంస్థలకు బాధ్యతలు నప్పగించబడ్డాయి. ఇవి గ్రామపునరుద్ధరణ కార్యక్రమాలలో ప్రజలు ఉత్సాహంతో పాల్గొనేటట్టు చేస్తున్నాయి.

నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 13 పంచాయతీ సమితులు, ఒక పూర్వ విస్తరణ కేంద్రం పనిచేస్తున్నాయి. ఈ విధముగా నల్గొండ జిల్లా అంతటా జాతీయ వికాస పథకం విస్తరించి వున్నది.

1962-63 కాలంలో నల్గొండ జిల్లా పరిషత్తు, నిర్మాణాలలో నిజమైన విజయాన్ని సాధించింది. గ్రామాలలో జరిగే యీ నిర్మాణాత్మక కార్యక్రమాలు అవసరమయ్యే విరాళాలతో ప్రజలు ముందుకు వచ్చారు.

పార్లమెంటరీ అభివృద్ధి కార్యక్రమాలు

గ్రామాలలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికిగాను రు. 4.42 లక్షలు ఖర్చు పెట్టబడినవి. జిల్లాలోని ప్రతి గ్రామానికి మంచినీరు లభ్యమవడానికి వీలుగా సర్వేకు రూపొందించబడింది. అనాజ్‌పూర్, నీలగొండా గ్రామాలలో రక్షిత మంచినీటి పథకం ప్రారంభించబడింది. కోదాడు, రత్నారం గ్రామాలు యీ పథకాన్ని ప్రారంభించడానికి సిద్ధమయినవి.

గ్రామాలన్నిటికీ రోడ్లతో కలిపే దుకై రు. 0.28 లక్షల ఖర్చుతో గ్రామాలలో రోడ్ల పథకం ఒకటి ప్రారంభించబడి, 33 రోడ్లనిర్మాణ కార్యక్రమం చేపట్టబడింది. దీనికితోడు, తెలంగాణా ఆధిక వనరుల పథకం క్రింద పెద్దరోడ్లను నిర్మించడానికై 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టబడ్డాయి.

హరిజనులకు గృహాలు

చేకుమట్ల, అన్నారెడ్డిగూడెం, కొత్లేరు గ్రామాలలో హరిజనులకు గృహనిర్మాణాలకై స్థలాలు కేటాయించబడ్డాయి. హరిజనుల గృహాల నిర్మాణానికి రు. 63,000 లు ఖర్చయ్యింది.

సెకండరీ పాఠశాలల నిర్వహణ భారాన్ని జిల్లా పరిషత్తులకు వప్పగించబడింది. 1962-63 కాలంలో 53 ప్రాథమిక పాఠశాలలు మాధ్యమిక పాఠశాలలుగానూ, 15 మాధ్యమిక పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగానూ రూపొందించబడ్డాయి. జిల్లా పరిషత్తుల ఆధ్వర్యం క్రింద ప్రస్తుతం 65 మాధ్యమిక పాఠశాలలు, 40 ఉన్నత పాఠశాలలు నడిపిస్తున్నాయి. మొత్తం విద్యార్థులసంఖ్య 29,293.

సైన్సు ప్రయోగశాలలు

పాఠశాలలో సైన్సు పరికరాలు లేనిదే విద్యార్థులకు సైన్సు విషయాలలో చక్కగా బోధించడానికి సాధ్యపడదు. కనుక జిల్లా పరిషత్తు సైన్సు ప్రయోగశాలల స్థాపనకు చేపట్టింది. ఈ సంవత్సరం దేవరకొండ, రామన్నపేట, ఆలేరు, నూతనకల్లు హుజూర్‌నగరులలో రు.1.31 లక్షలవ్యయంతో అయిదు సైన్సుప్రయోగశాలల నిర్మాణాన్ని చేపట్టాలి.

1962-63వ సంవత్సరంలోనల్గొండ జిల్లాలో సాధారణ ఉద్యోగ పరిస్థితి అంతకుముందు సంవత్సరంకంటే మెరుగా వున్నటు ఇక్కడి ఉద్యోగ సాధక కేంద్రం కార్యకలాపాలు పెల్లడిస్తున్నాయి గత సంవత్సరం 4290 మంది అభ్యర్థులు ఉద్యోగాలకొరకు తమపేర్లు నమోదు చేయించుకోగా ఈ సంవత్సరం 5,326 మంది అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేయించుకోవడం జరిగింది. నమోదైన ఉద్యోగాలు పొందకుండా వున్నవారి సంఖ్య 2,192 వుంది. ఈ విధంగా రిజిస్ట్రేషన్లలో 1,036 పెరుగుదల ఏర్పడింది ఈ కాలంలో 1,145 మంది విషయమై ఎస్సెస్సీకి తెలియపరచడం జరిగింది. ఈయేడు 895 మంది అభ్యర్థులకు క్రిందటేడు 784 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభింపజేశారు.

టైపిస్టులు, స్టెనోగ్రాఫర్లు, మెకానికులు, టూల్స్‌రూమ్ అసిస్టెంట్లు శిక్షణ పొందిన ఉపాధ్యాయినులు, డ్రైవర్లు, మెటర్నటీ అసిస్టెంట్లు ఉద్యోగాలకు అభ్యర్థులకొరత వుంది.

రక్షణ నిధికి విరాళాలు

నల్గొండ తెలంగాణాలో వెనుకబడిన జిల్లా అయినప్పటికీ రక్షణకార్యక్రమాలలో ఇది అగ్రగామిగా వుంది. ఇప్పటివరకు ఈ జిల్లానుంచి రు.12 65 లక్షల రొక్కాన్నీ 2,322 గ్రాముల బంగారాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేశారు. ఈ జిల్లా రు.12.5 లక్షల నిధిసేకరణ లక్ష్యాన్ని సాధించింది. నల్గొండవాస్తవ్యురాలైన శ్రీమతి వరలక్ష్మమ్మగారు 70 గ్రాముల తూకంగల తమ బంగారం ఆభరణాలన్నింటినీ రక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

ఇదే విధంగా నోముల గ్రామవాసి తొమ్మిది సంవత్సరాల బాలిక కుమారి రషీదున్నిసా బేగం నకిరేకల్లు గ్రామానికి నడిచివెళ్ళి తానుకూడబెట్టివుంచిన డబ్బును రక్షణనిధినిమిత్తంగవర్నరుకు సమర్పించింది.

జిల్లాలోని గ్రామాలన్నింటిలోనూ గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం పథకాన్ని విజయవంతంగా అమలు పరుస్తున్నారు. 650 రక్షణ శ్రామిక బ్యాంకులను నెలకొల్పారు. చెప్పుకోదగినన్ని పనులు అమలు జరిపారు. ఇప్పటికి 28,071 మంది గ్రామీణ స్వచ్ఛంద సేవక దళాలలోనూ, రక్షణ శ్రామిక బ్యాంకులలోనూ నమోదయ్యారు. 700 మంది కళావతులకు ఉత్పత్తి రక్షణ, జనాభాహెచ్చుతగ్గులకు విద్యగరిపే విషయాలలో శిక్షణ ఇచ్చారు.

రామాజిపేట చెరువు మరమ్మతులు

ఆలేరు పంచాయతీ సమితి రామాజిపేటలోని గ్రామీణ స్వచ్ఛంద సేవక దళంవారు తమ గ్రామ చెరువుకు మరమ్మతులు పూర్తిచేశారు. 200 మంది పురుషులు, 152 మంది స్త్రీలు, 50 మంది బాలురు ఒకరోజు పనిచేసి ఈ పనులను పూర్తిచేశారు. దీనివల్ల అదనముగా 80 ఎకరాలకు నీటి పారుదల జరుగుతుంది. మర్యాల్ రక్షణ శ్రామిక బ్యాంకు వారు గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం సహాయంతో ఒక అప్రోచ్ రోడ్డును నిర్మించారు.

ఇండియాకు ఫోర్డు సంస్థ విరాళాలు

వాషింగ్‌టన్, జులై 5

ఫోర్డు ఫౌండేషన్ శుక్రవారం (జూన్ 28) నాడు నాల్గు దేశాలలో జనాభా పెరుగుదల సమస్యల పరిశీలనకు గ్రాంటులు (విరాళాలు) మంజూరు చేసింది. వీటిలో ఇండియాకు అందరికంటే ఎక్కువ లభించినవి.

మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలో కుటుంబ నియంత్రణ ప్రజారోగ్య కార్యక్రమాలు గట్టిగా జరపటానికి, ఢిల్లీలో ఒక జాతీయ కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని, ఒక ప్రజారోగ్య సంస్థను నెలకొల్పటానికి తోడ్పడ నిమిత్తం ఇండియాకు 50 లక్షల డాలర్లు విరాళం ఇవ్వబడింది.

మైసూరు, కేరళ, ఢిల్లీ, రాజస్థాన్, యూనివర్సిటీలలోను, ఇండియన్ సైన్స్ అండ్ ఎగ్రికల్చర్ ఇన్‌స్టిట్యూట్‌లలోనూ జనాభా పరిశోధనలు జరపటానికి మరొక 7,45,000 డాలర్ల గ్రాంటుకూడా ఇండియాకులభించింది.

లైబీరియా జాతీయ ప్రదర్శనశాల డైరెక్టరు పదవి

హైద్రాబాదు, జులై 5

లైబీరియాలోని మొన్‌రోవియా జాతీయ ప్రదర్శనశాలలో తాత్కాలిక డైరెక్టరు ఉద్యోగానికి సభ్యత్వం గల దేశాలకు చెందిన అర్హులైన అభ్యర్థులనుండి అత్యవసరమయి విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ధరఖాస్తులను కోరుచున్నది. ఈ ధరఖాస్తులను తమతమ శాస్త్రీయపరుల ద్వారా కొత్తగా స్థాపించబడిన కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు జులై 15 నాటికి చేరునట్లు పంపిన "యునెస్కో" వారికి చేరగలవు.

ధరఖాస్తులను "యునెస్కో" వారి ప్రాధాన్యతలో రెండు ప్రతులపై పూర్తిగా నింపి పంపించవలెను. ఈ పాత్రత్వ పత్రాలను కొత్తగా స్థాపించిన కేంద్రవిద్యామంత్రిత్వశాఖ నుండి పొందవచ్చును.

14 వ వన మహోత్సవాలు

జిల్లా పరిషత్తులకు సహాయం

హైద్రాబాదు, జులై 5

14 వ వన మహోత్సవ కార్యక్రమాలను ఈ వారంలోజరుపుతున్నారు వనమహోత్సవాల ప్రాధాన్యతను, ప్రాముఖ్యాన్ని తెలియజేయడానికి ఎప్పటివలెనే వనమహోత్సవాలను జరిపించే ప్రయత్నాలు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం, ప్రత్యేకంగా ఆయాశాఖలఅధిపతులను, అటవీశాఖ చీఫ్ కన్సర్వేటరును, వ్యవసాయశాఖ జిల్లా డైరెక్టరును, కలెక్టర్లను జిల్లా పరిషత్తుల కార్యదర్శులను, రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల రిజిస్ట్రారులను కోరింది.

వనమహోత్సవాలకు అవసరపడే మొక్కలను, విత్తులను కొనడానికిగాను రాష్ట్రంలోని ప్రతి జిల్లా పరిషత్తుకూ 800 రూపాయలను యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక సంస్థ

గోష్ఠి అధ్యక్షులుగా శ్రీ అహూజా ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 5

పరదల నివారణ, భూమిని సాగుకు లాయకిచేయడం, డెల్టా ప్రాంతాల అభివృద్ధి- యీ విషయాలను చర్చించేందుకు ఆసియా, దూర ప్రాచ్య దేశాల ఆర్థికస సంస్థ ఏర్పాటుచేసిన ప్రాంతీయ గోష్ఠికి భారత ప్రతినిధివర్గ నాయకులూ, కేంద్ర జల, విద్యుచ్ఛక్తి సంస్థ చీఫ్ ఇంజనీరూ అయిన శ్రీ పి. ఆర్. అహూజా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. యీ గోష్ఠి 9వ తేదీ వరకూ జరుగుతుంది.

నేడే చూడండి

వోల్టా ప్రొడక్షన్స్

పరువు ప్రతిష్ఠ

తా॥ అంజలీదేవి, ఎన్. టి. రామారావు, కన్నాంబ, గుమ్మడి, రాజబాబు, రేలంగి, సూర్యకాంతం.

నూర్ మహల్

(అంబర్‌పేట) హైద్రాబాద్

ఆటలు 3-15, 6-30, 9-30

6 వ సంయుక్తవారం

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, రాజసులోచన, రేలంగి, కె. వి. మిక్కిలినేని, కన్నాంబ, పెరుమాళ్లు.

దర్శకత్వం: కె. వి. నాగభూషణం

సంగీతం: ఘంటసాల

కమల్ హైద్రాబాద్.

అలంకార్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

అలంకార్‌లో ప్రత్యేక ఆటలు: ఆదివారం రాత్రి 1-30కు, సోమవారం ఉ॥ 10-00కు.

మరియు మార్కండేయ- వరంగల్.

—ఈస్టిండియా విడుదల.

21 వ వారం!

కన్నుల పండువైన తాజ్‌మహల్ చరిత్రను వెండితెరపై చూచి ఆనందించండి.

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్ట్‌మన్ కలర్)

తా॥ వీరాంజనేయులు, ప్రదీప్‌కుమార్, వీణ, రెహమాన్, జలీన్, జీవన్, హెలెన్, మినోముంతాజ్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: రోషన్. లిరిక్స్: సాహిర్.

ప్రభాత్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30. —విజయ రిలీజ్.

నేడు 3 ఆటలు: 2-15, 5-45 మరియు 9-30.

హిట్లర్ దండయాత్రలనాటి ఐరోపాలోని భీభత్స సంఘటనలను వెండితెరపై చూడబోతున్నారు!

ప్రవేశ రుసుము: డ్రెస్ సర్కిల్ రు. 3-50 స్టాల్స్ రు. 3-00 మొదటి తరగతి రు. 1-50 2 వ తరగతి 0-70 న. పై. (అన్ని పన్నులతో సహా)

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

కాంప్లిమెంటరీలు చెల్లవు

ప్లాజాటాకీస్- సికింద్రాబాద్, ఫోన్ నెం. 73655

15 వ వారం!

అనుపమా ఫిల్మ్స్: ఈడూజోడు (తెలుగు)

అమర్- చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

రేపు పగలురాత్రి 1-0 గం॥ ప్రత్యేక ఆట.

3 వ వారం! వెంకటలక్ష్మి- ఖమ్మంమెట్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

కలవారింటికి ఇద్దరు కోడళ్లు వచ్చారు. ఆ యిద్దరి గుణగుణాలను కళ్ళకు కట్టినట్లు చిత్రించే జీవిత కథా చిత్రం.

దర్శకత్వం: భీమ్ సింగ్

రాహత్ అంజలి రీగల్

హైద్రాబాద్ సికింద్రాబాద్ హైద్రాబాద్

2-30, 6-00, 9-30

9 వ వారం!

వాసు ఫిల్మ్స్ (మద్రాసు) భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం.

మరియు ముకరం, చిత్రలేఖ, రమేష్, జాల్నా, వీరన్, నిజామాబాద్

సైదియా—హైదరాబాద్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

జిల్లా పరిషత్ కార్యాలయం: వరంగల్ జిల్లా

ఆర్ సి. నెం. బి 5/4724/1962 తేది. 20-6-1963

ప్ర క ట న

ముల్కీ సర్టిఫికెట్లు కలిగియున్న తెలంగాణ జిల్లా అభ్యర్థులనుండి పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల క్రింద దిగువ నుదాహరించిన పదవులలో నియామకమునకు 15-7-1963 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. యోగ్యులైన అభ్యర్థులు పిలువ బడినప్పుడు వరంగల్ జిల్లా పరిషత్, డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీముందు వ్రాతపరీక్ష లేక ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపైన హాజరు కావలెను.

వరుస సంఖ్య	పదవి పేరు	వేతనపుస్కేలు	కావలసిన అభ్యర్థుల అంచనాసంఖ్య	1-7-63 కు వయస్సు కనీస-గరిష్ఠ	కావలసిన విద్యా యోగ్యతలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
(1)	లోకల్ డివిజన్ గుమాస్తాలు	80-4-100-5-150	25	18-30	యూనివర్సిటీ కోర్సులో ప్రవేశార్హత కలిగి హెచ్. ఎస్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసు.
(2)	సీడ్ - స్టోర్ - గుమాస్తాలు	,, ,,	11	18-30	,, ,, ,, ఎన్నిక తరువాత నియామకం సమయములో నగదు సెక్యూరిటీ రు. 200/- (రూపాయలు రెండువందలు) మరియు ప్రతిది రు. 250/-(రూపాయలు రెండు వందల ప్రతి) వి రెండువ్యక్తిగతమైన సెక్యూరిటీలు యివ్వవలెను.
(3)	టైపిస్టులు-	,, ,,	10	18-30	యూనివర్సిటీ కోర్సులో ప్రవేశార్హత కలిగి హెచ్. ఎస్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే యివ్వబడినట్టి టైప్ రైటింగ్‌లో డిప్లొమా.
(4)	స్టెనో-టైపిస్టు -	,, ,,	1	18-30	,, ,, ,, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచేపార్టుహ్యాండ్‌లో ఇవ్వబడిన డిప్లొమా.
[5]	విలేజ్ లెవల్ వర్కర్	,, ,,	70	18-30	యూనివర్సిటీ కోర్సులో ప్రవేశార్హత కలిగి హెచ్. ఎస్.సి. లేక సమానమైన పరీక్ష ప్యాసు.
(6)	గ్రామ సేవికలు [స్త్రీలుమాత్రమే]	,, ,,	16	18-30	,, ,, ,, పై యోగ్యతలు గల అభ్యర్థినులు లభించనియెడల 3వ ఫారం ప్యాసయి గుర్తించబడిన సంస్థలో చేతి వృత్తుల శిక్షణ పొందియున్నవారి దరఖాస్తులు పరిశీలించబడును.
(7	ఎలిమెంటరీ గ్రేడ్ టీచర్లు	65-2-95	179	18-30	ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ ట్రయినింగ్ ప్యాసు.
(8)	సెకండరీ గ్రేడ్ టీచర్లు	80-4-100-5-150	105	18-30	సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్ ప్యాసు.
(9)	లైబ్రేరియన్-కమ్-స్టోరుకీపరు	80-4-100-5-150	1	18-30	యూనివర్సిటీకోర్సులో ప్రవేశార్హత కలిగి హెచ్. ఎస్. సి. లేక సమానమైన పరీక్ష ప్యాసయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే యివ్వబడిన లైబ్రేరియన్ షిప్ డిప్లొమా.
(10)	గ్రామీణమెడికల్ ప్రాక్టీషనర్లు	సంవత్సరమునకు రు. 900/- సహాయతా ద్రవ్యం క్రింద నెలకు రు. 75/- లేక రు. 90/- లేక ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరుచే నిర్ణయించబడిన విద్యాయోగ్యతలప్రకారం ఇవ్వబడును	11	18-30	మద్రాసుఇండిజినస్ మెడిసిన్ సెంట్రల్ బోర్డు లేక హైద్రాబాద్ ఆయుర్వేద బోర్డు లేక హైద్రాబాద్ ఇండియన్ మెడిసిన్ బోర్డులలో రిజిష్టరయిన పేర్లు గల రిజిష్టర్డు ప్రాక్టీషనర్లు ఎల్. ఐ. ఎమ్. జి. సి. ఐ. ఎమ్. ఆయుర్వేద విశారద, తబీబ్-ఇ-మస్తానాద్ ఎ బి. సి. తరగతులు ఉన్నత యోగ్యతలు అనుభవంగలవారికి ప్రాధాన్యము.
(11)	గ్రామీణ ఆస్పత్రులలో ప్రమాతి అసిస్టెంట్లు	సంవత్సరమునకు రు. 480/-	22	18-30	గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూట్ నుండి మంత్రసాని శిక్షణ పొంది మద్రాసులేక హైద్రాబాద్ నర్సెస్ మరియు మంత్రిసానుల కౌన్సిల్‌లో తమ పేర్లు రిజిష్టరు చేయించి యుండవలెను.
(12)	జీప్-డ్రైవర్	రు: 70-2-100	4	18	30	1939 మోటార్ వాహనముల చట్టం క్రింద (1939 సెంట్రల్ చట్టం 4) కాంపిటెంట్ అధికారిచే ఇవ్వబడిన మోటార్ వాహనపు డ్రైవింగ్ ప్రస్తుతపు లైసెన్సు పొందియుండి; కనీసం 2 సం॥ కాలం మోటార్ వాహనపు డ్రైవింగ్ అనుభవం వుండవలెను.
(13)	శిక్షణపొందిన గ్రాడ్యుయేట్లు	రు. 130-250	64	18	30	బి. ఏ. లేక బి. ఎస్సి. లో గణితము, సైన్సులలో శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్.
(14)	జూనియర్ తెలుగు పండిట్	రు: 80-150	20	18	30	డి. ఒ. యల్. లేక ఉభయ భాషా ప్రవీణ అయినట్టివి మెయిన్ సబ్జెక్టుగా భాషకు సంబంధించినవాటితో రాష్ట్రంలోని యూనివర్సిటీ యొక్క టి యంటల్ టైటిల్.
(15)	మాన్యువల్ ఇన్‌స్ట్రక్టర్స్	80-150	4	18	30	8వ ఫారం లేక 8వ తరగతి ప్యాసయి మరియు ఇండస్ట్రియల్ స్కూల్ డ్రాయింగ్ సర్టిఫికెట్ లేక వడ్రంగంలో క్రాఫ్ట్సుమన్ షిప్‌లో నేషనల్ సర్టిఫికెట్ పొంది వృత్తిలో కనీసం 2 సం॥ ప్రయోగాత్మకానుభవం వుండవలెను మరియు ఒక సంవత్సరం బోధనానుభవమునకు ప్రాధాన్యముగలదు.
(16)	ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్స్	80-150	2	18	30	హైద్రాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వకళాశాలనే యివ్వబడిన ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో (హయ్యర్ గ్రేడ్) ప్రభుత్వటీచర్ల సర్టిఫికెట్ లేక మాజీసైనికులకు యివ్వబడిన ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో (హయ్యర్ గ్రేడ్) ప్రభుత్వ టీచర్ల సర్టిఫికెట్ లేక ఇంటర్ మీడియేట్ అభ్యర్థులకు యివ్వబడిన డిప్లొమా లేక సర్టిఫికెట్,
(17)	ఫిజికల్ డైరెక్టర్	140-250	2	18	30	రాష్ట్రంలోని యూనివర్సిటీలో డిగ్రీ గుర్తింపబడిన యూనివర్సిటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్లొమా లేక హైద్రాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ కాలేజీచే యివ్వబడిన డిప్లొమా లేక సైదాపేట ఫిజికల్ ఎడ్యుకేషన్ వై. ఎమ్. సి. ఎ. కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్లొమా లేక మద్రాసు ప్రభుత్వంచే మహిళలకు ఫిజికల్ ఎడ్యు

నేడే చూడండి!

100 వ రోజు

బసంత్ హైదరాబాద్
నటరాజ్ సికింద్రాబాద్
రాజరాజేశ్వరి టాకీస్ వరంగల్
మోహన్ టాకీస్ నిజామాబాద్
సుందర్ టాకీస్ కమ్మామత్
మరియు
ఆంధ్రప్రదేశమంతటయు

ఇటువంటి గొప్ప రసవంతమైన చిత్రము ఇదివరకు రాలేదని పత్రికలు - ప్రేక్షకులు పొగడుచున్నారు!

చమ్రియా రిలీజ్...

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి
అవకాశ
సహజాత కదలిక చిత్రం
కథ, మాటలు: సదాశివబ్రహ్మం. ఫోటోగ్రఫీ: పి.ఎల్.రాయ్
సంగీతం: ఘంటసాల..... కళ: టి.వి.యస్.శర్మ
దర్శకత్వం: ఎ.శంకరరెడ్డి M.A., B.L. నిర్మాత: సి.పుల్లయ్య & సి.యస్.రావు



నేటి రాత్రి నేటి రాత్రి

క్రిక్కిరిసిన ప్రేక్షకులచే ఏకగ్రీవంగా పొగడబడుచున్నది.
ఉత్తమ కథా చిత్రం - ఇంపైన పాటలు - గగుర్పాటుకల్గించు మల్లయుద్ధ ప్రదర్శనలు - శ్రావ్యమైన సంగీతం అన్నీ ప్రేక్షకులను ఆకర్షించును.

టూ నీవా కర్స్:

కౌన్ అప్నా కౌన్ పరాయ

దర్శకత్వం: నిరంజన్ సంగీతం: రవి. లిరిక్స్: షకీల్ బదయుని.
రచన: ముస్తాక్ జలీలి (హైద్రాబాద్)

తా: వహీదారెహమాన్, డానీవాకర్, విశ్వకుమార్, నిరూపరాయ్, షమ్మీ నర్గీస్, టున్ టున్, ఇందిరా బన్‌సల్, సోదాగర్ సింగ్.

లిబర్టీ (బషీర్‌బాగ్, హైద్రాబాద్) ప్రకాష్ (మంగల్ హాట్, హైద్రాబాద్) మనోహర్ సికింద్రాబాద్

మహాకాళి జాతర సందర్భంలో సికింద్రాబాద్ మనోహర్ టాకీసులో సోమవారం 4 ఆటలు.

ఉ॥ 10 నుండి 1 గం. మరియు ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.

అన్ని థియేటర్లలో నేడు, రేపు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30.

మరియు రీగల్-బోరంగాబాద్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

షన్‌లో యివ్వబడిన డిప్లొమా పైయోగ్యతలకు అదనముగాబోధనాడిగ్రీ వున్నవారికి ప్రాధాన్యం యివ్వబడును.

పైన పేర్కొనబడిన 1, 2 వర్గముల పదవులకు ఎన్నికయిన అభ్యర్థులకు జిల్లాపరిషత్ కార్యాలయంలో 2 మాసములు శిక్షణయివ్వబడి, శిక్షణకాలంలో ఎలకు స్టయిపెండ్ రు. 55/- మరియు 10 మరియు ప్రవేశపెట్టే యెడల సి. ఎ. యివ్వబడును. పైన పేర్కొనబడిన వరుసలో 5, 6 వరసుల పదవులకు ఎన్నికయిన అభ్యర్థులు పంపేటప్పుడు శిక్షణకు పోవలసివుండును. శిక్షణకాలంలో నెలకు రు. 65/- స్టయిపండ్ యివ్వబడును. దరఖాస్తులు దిగువ నుదాహరించిన వివరములతో అభ్యర్థి స్వహస్తాక్షరముతో నెల్లూరు జిల్లా పరిషత్ వారికి యుండవలెను.

ఉద్యోగానికి దరఖాస్తు.....

1. దరఖాస్తుదారుని పూర్తిపేరు (పెద్ద అక్షరములలో.) 2. తండ్రిపేరు 3. భార్యయైన అడ్రసు. 4. ప్రస్తుతపు అడ్రసు. 5. పుట్టిన ప్రదేశం మరియు తేది (గ్రామం, తాలూకా జిల్లా పేర్కొనవలెను) 6. నివాసపు స్థలం (గ్రామం, తాలూకా జిల్లా పేర్కొనవలెను.) 7 విద్యాయోగ్యతలు. 8 గత 5 సంవత్సరముల కాలంలో ఒక సంవత్సరంకంటే ఎక్కువకాలం నివసించినట్టి అడ్రసు. 9. ఉద్యోగంచేస్తుంటేయెడల పూర్వపు ఉద్యోగం వివరములు. 10. రుసుముకు వినాయి పుట్టుంటేయెడల కులం పేరు, తహసీల్ దార్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారిచే యివ్వబడిన ఒరిజినల్ సర్టిఫికెట్ (వాపసు యివ్వబడదు) 11. అభ్యర్థి సంతకం.

నోటు:- పైన పేర్కొనబడిన వరుసలోని 1, 2 వరసులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు గెజిటెడ్ ఆఫీసర్‌నే పూర్వానుభవమును గురించిన సర్టిఫికెట్ నకలును జతపరుచవలెను.

"పదవి కొఱకు దరఖాస్తు"..... అని కవరుపైన పేర్కొనుచు దరఖాస్తులను దిగువసంతకం చేసిన వారి అడ్రసుకు పంపవలెను. మార్కుల మెమొరాండం కాపీలతో సెర్టిఫికెట్ కాపీలు ముల్కీసర్టిఫికెట్ కాపీ, గెజిటెడ్ ఆఫీసర్‌చే రూపొందించబడిన పుట్టిన తేది సర్టిఫికెట్ కాపీల మాత్రమే జతపరుచవలెను. రుసుము రు. 5/- (ఐదు రూపాయలు) లను అభ్యర్థులు వరంగల్ జిల్లా ట్రెజరీ లేక వరంగల్ జిల్లా స్టేట్ బ్యాంక్‌లో జిల్లా పరిషత్ పద్దుకు దిగువ హెడ్ ఆఫ్ అకౌంట్సుకు చెల్లించవలెను.

-II డిపాజిట్లు మరియు అడ్వాన్సు (వడ్డీ కలుగనట్టి డిపాజిట్లు) (3) లోకల్ ఫండ్స్ డిపాజిట్ల ఇతర డిపాజిట్ అకౌంట్స్ (ఎ) జిల్లాఫండ్స్ (1) (బి) "జిల్లాపరిషత్ ఫండ్స్" వివరములు: పదవికి డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీ ముందు హాజరగుటకు దరఖాస్తు.....

ఇతర జిల్లాల అభ్యర్థులు రుసుమును మనియార్డరు లేక ఇండియన్ పోస్టల్ ఆర్డర్ (క్రాసు చేయకుండా) కార్యదర్శి జిల్లాపరిషత్, వరంగల్ పేర పంపవలెను. చలాన్ లేక మనియార్డరు రసీదు: ఇండియన్ పోస్టల్ ఆర్డరు దరఖాస్తువెంట జతపరుచవలెను. నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ వర్గములవారు రుసుము చెల్లించనవసరంలేదు.

కార్యదర్శి
జిల్లాపరిషత్, వరంగల్.

రుణగల నివారణ వారోత్సవం

ఈనెల 7వ తేదీ వరకునిర్వహణ

న్యూఢిల్లీ, జులై 5

దేశంలో అన్ని ప్రాంతాలలోనూ జులై 1వ తేదీనుంచి 7వ తేదీ వరకు ఈగల నివారణ వారోత్సవము నిర్వహించబడుతున్నది. ఈగల బెడద ఎటువంటిదో ప్రజలకు తెలియజేసి దేశంలో వివిధ ఆరోగ్యశాఖలు నిర్వహిస్తున్న ఈగల నివారణ, అదుపు కార్యక్రమాలకు ప్రజల సహకారము సంపాదించడమే ఈ వారోత్సవము యొక్క ప్రధానలక్ష్యం.

వ్యాధులను ఒకచోటనుంచి మరోచోటకు వ్యాపి పచేసేది ముఖ్యముగా ఈగలే. వీటి బెడద ఇంతా అంతా కాదు

ఈ వారోత్సవంలో ఈగల మూలముగా రాగల ప్రమాదాలను గురించి చలనచిత్ర ప్రదర్శనలు, రేడియో కార్యక్రమాలు, ప్రదర్శనలు మొదలయిన వాటిద్వారా ప్రజలకు తెలియచేస్తారు. ఈగల వాలకుండా ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచడము వంటి విషయాలు ప్రాధాన్యాన్ని గురించి వివరిస్తారు.

ఈ వారంలో సాధారణ ప్రజలకు ఆయా విషయాలు తెలియచేయడమే కాకుండా ప్రత్యేకంగా గృహిణులకు, బడిపిల్లలకు, పారిశ్రామిక కార్మికులకు, తోపుడుబండ్లపై మిఠాయి మొదలయిన తినుబండారాలు అమ్మే వర్తకులకు ఇదుకు సంబంధించిన ఆరోగ్యసూత్రాలను గురించి బోధించడము జరుగుతుంది. తోపుడుబండ్ల మిఠాయి వర్తకులకు మిఠాయిపెట్టుకొని తిరిగేందుకు అద్దాలబల్లలు కొనుక్కొనేందుకుగాను దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడంద్వారా వారికి ఈ విషయములో తోడ్పడవచ్చునని పురపాలక సంఘాలకు, పంచాయతీ సమితులకు సూచించడం జరిగింది. విద్యార్థులు సభ్యులుగా ఆరోగ్యసంఘాలు, పరిశుభ్రతా వ్యవహారాల సమితులు ఏర్పాటు చెయ్యాలని పాఠశాలలను కోరడమైంది.

ఈ వారోత్సవంలో బహుళ ప్రచారము కల్పించే నిమిత్తం కొన్ని నినాదాలు కల్పించారు. వాటిలో మచ్చుకు "మురుగు లేకుంటే ఈగలు ఉండవు. ఈగలు లేకుంటే రోగాలేడవు".

.....

ప్రేమలతాగుప్తచే నల్లగొండజిల్లా సమాచార కేంద్రం సందర్శన

నల్లగొండ, జులై 5

ఆంధ్రప్రదేశ్ కుటుంబనియంత్రణ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతాగుప్త, రాష్ట్ర నారీ సుధార్ సొసైటీ నిర్వాహకురాలు కుమారి రాధాకృష్ణమ్మతోకలిసి నల్లగొండజిల్లా సమాచార కేంద్రాన్ని సందర్శించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ సి.వి. నరసింహారెడ్డి వారికి కేంద్రాన్ని చూపించారు. కేంద్రములో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు.

ప్రతిరోజూ ఈ కేంద్రాన్ని సరాసరి 150మంది సందర్శిస్తారు. వారుకు అత్యంత ప్రయోజనకరమైన సమాచారాన్ని జిల్లాపౌరసంబంధాల అధికారి తెలియచేస్తున్నారని శ్రీమతి ప్రేమలతా అన్నారు. .....

జాతీయ క్రమశిక్షణ పథకం

మరో రెండు ప్రాంతీయ కార్యాలయాల స్థాపన

న్యూఢిల్లీ, జులై 5

ఉత్తర ప్రదేశ్, దక్షిణ భారతావనిలోని పాఠశాలలలో జాతీయ క్రమశిక్షణ పథకము నిర్వహణ వ్యవహారాలు చూసేందుకు మరో రెండు ప్రాంతీయ కార్యాలయాలను లక్నో, బెజుకూరులలో నెలకొల్పాలని నిర్ణయించబడింది.

ఈ ప్రాంతీయ కార్యాలయాలను నెలకొల్పడమువల్ల యీపథకం పర్యవేక్షణను మరింత వికేంద్రీకరించినట్టు అవుతుంది. శిక్షణ కార్యక్రమాలను మరింత సమర్థముగా అమలు జరుపవీలవుతుంది.

జాతీయ క్రమశిక్షణ పథకము క్రింద మొత్తము 4,500 మంది బోధకులకు తర్ఫీదు ఇచ్చారు. దేశంలో సమారు 2500 పాఠశాలలలో యీ పథకము క్రింద దాదాపు 15లక్షల మంది శిక్షణ పొందుతున్నారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, జులై 5

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	55-00	58-00
కుజ్జులు	60-00	62-00
19 నెంబర్లు	52-00	56-00
దొడ్డబియ్యం	49-00	51-00
బసంగి	49-00	51-00
నావకరాములు	56-00	62-00
బంగారుతీగెలు		
గొట్టెబియ్యం	47-00	47-50
కొత్తసాంబర్లు	64-00	75-00
పాతసాంబర్లు	66-00	78-00
కుసుమబియ్యం		
పచ్చన్నలు	83-00	86-00
దట్టిబొన్నలు	82-00	88-00
తెల్లబొన్నలు	41-00	48-00
పసుపు	140-00	145-00
కందులుపెద్దవి	60-00	64-00
కందులుచిన్నవి	57-00	61-00
మినుములు	62-00	67-00
సెనగలు	44-00	47-00
పెసలు	38-00	42-00
ఉలవలు	30-50	31-00
తెల్లం	90-00	105-00
మిరపకాయలు	220-00	295-00
చింతపండు	45-00	65-00
పుల్లిగడ్డ	20-00	26-00
యెల్లిగడ్డ	75-00	90-00
తెల్లనువ్వులు	90-00	110-00
ఆముదాలు	56-00	58-00
ధనియాలు	70-00	75-00
కుసుమలు	45-00	49-00
ఇలాచిపల్కు పెద్దది	105-00	109-00
ఇలాచిపల్కు సం॥18	75-00	83-00
బన్సిగోధుమలు	55-00	65-00
శర్బతిగోధుమలు	52-00	57-00
కందిపప్పు పెద్దది	82-00	88-00
కందిపప్పుచిన్నది	80-00	82-00
సెనగపప్పు	55-00	56-00
మినుపపప్పు	98-00	99-00
పెసరపప్పు	58-00	61-00
పల్కు నూనె 10కిలో	18-37	18-50
కల్నిపిండి	35-00	
అనుములు ప్రతిగింజలు	88-00	89-00

జులై 7నాడు నగరానికి మైసూరు, మద్రాసు, ముఖ్యమంత్రుల రాక

హైద్రాబాదు, జులై 5

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప జులై 7వ నాటి సాయంత్రం నగరానికి రానున్నట్లు తెలుస్తున్నది. మరుసటి రోజు ఇక్కడ ఏర్పాటు చేయబడిన అనేక ఉత్సవాలలో వారు పాల్గొంటారు. ఆ తర్వాత భద్రాచలానికి బయలుదేరి వెళ్ళుతారు. రాజమహేంద్రపురం వద్ద ఏర్పాటు చేసిన భారీ విద్యుత్పరికరాల సాంకేతిక శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవానికి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహిస్తారు. మద్రాసు ముఖ్య మంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

జులై 8 వాడు రవీంద్ర భారతిలో సంజీవరెడ్డి స్వర్ణోత్సవ సంఘం వారు ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ఈ ముఖ్య మంత్రులు ప్రసంగిస్తారు.

.....

నల్లగొండలో రోడ్డు మరమ్మతు పనులు

నల్లగొండ, జులై 5

తృతీయ పంచవర్ష ప్రణాళికక్రింద నల్లగొండ జిల్లాలో ఈ క్రింది రోడ్డు మరమ్మతు పనులు చేపట్టబడినవి.

నక్రేకల్ నుండి నజీరాబాదు వరకు రోడ్డు మెటలింగ్ పని రెండు లక్షల పది వేల రూపాయల వ్యయంతో చేపట్టబడినది. కొద్ది మైళ్ళ దూరము ఇంకా మెటలింగ్ కావల్సి ఉంది. మిగతా అంతా పూర్తి అయింది.

భోన్‌గిర్ నుండి చిట్యాల వరకు రోడ్డు మరమ్మత్తు పని రెండు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబడినది. పని కొనసాగుతున్నది-

ప్ర క ట న

వైశ్యహాస్టల్‌లో ప్రవేశమునకై 30-6-1963 లోపున దరఖాస్తు చేసియున్న కొత్త అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలించి ప్రవేశముల మంజూరికి 12-7-1963 శుక్రవారం సా॥ 4-30 గం. ఇంటర్వ్యూలు జరుపబడునని తెలియజేయనైనది. కావున అభ్యర్థులు పైన పేర్కొనబడిన తేది, సమయమునకు మార్కుల పత్రములతో హాజరు కావలెనని కూడా తెల్పనైనది.

తేది: 5-7-1963. కార్యదర్శి

Edited Printed and published by N. Narsingha Reddy, M.A., for the Golkonda publication Ltd. at Golkonda Printing press Hyderabad.